**WANTED REPORTER**

వాయిస్ టుడే దిన పత్రికకు మరియు
వాయిస్ టుడే ఛానల్‌కు జిల్లా ఇన్చార్జిలు,
నియోజకవర్గాల ఇన్చార్జిలు మరియు
మున్సిపల్, మండల్ రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి
7386416560, 9491006518



# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10

ఆదివారం, ఏప్రిల్ 21, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## అనన్యరెడ్డిని అభినందించిన సీఎం

**హైదరాబాద్:** యూపీఎస్సీ ఫలితాల్లో ఆలిండియా 3వ ర్యాంకు సాధించిన మహబూబ్‌నగర్‌కు చెందిన దోనూరు అనన్యరెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. శనివారమిక్కడ ఆమె కుటుంబసభ్యులు సీఎంను కలిశారు. ఈ సందర్భంగా అనన్యరెడ్డిని సీఎం సన్మానించారు. అభినందనలు తెలిపిన వారిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి ఉన్నారు.

**ముఖ్యమంత్రిని కలిసిన బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తులసి శ్రీనివాస్‌తో పాటు వివిధ బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు శనివారం జూబ్లీహిల్స్‌లోని - మిగతా 2వ పేజీలో

# ఖమ్మంపై కాంగ్రెస్ మల్లగుల్లాలు

## అభ్యర్థిని తేల్చని అధిష్ఠానం.. కరీంనగర్, హైదరాబాద్ స్థానాలూ పెండింగ్‌లోనే..



**హైదరాబాద్:** నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై మూడు రోజులు గడిచినా మూడు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ అధిష్ఠానం మల్లగుల్లాలు పడుతోంది. మిగిలిన రెండు పార్టీలు అభ్యర్థుల ఎంపికతో పాటు ప్రచారంలో ముందుండగా.. కాంగ్రెస్ మాత్రం మూడు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంలో తీవ్ర జాప్యం చేస్తోంది. ఖమ్మం అభ్యర్థిత్వం తేలకపోవడంతో కరీంనగర్, హైదరాబాద్‌లనూ పెండింగ్‌లో పెట్టింది. ఖమ్మం అభ్యర్థి ఎంపికతో కరీంనగర్ స్థానం ముడిపడి ఉన్నట్లు తెలుస్తోంది. ఖమ్మం లోక్‌సభ స్థానానికి నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావుతో పాటు పాత తరం కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురామిరెడ్డి మధ్య పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు యుగంధర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్‌రెడ్డి తదితరులు పోటీపడినా చివరకు మండవ, రఘురామిరెడ్డిల మధ్య ఎవరో ఒకరికి అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం వరకు మండవ పేరు ముందున్నా.. తాజాగా రఘురామిరెడ్డి కూడా గట్టి పోటీదారుగా నిలిచినట్లు తెలుస్తోంది.

ఖమ్మాన్ని ఆనుకొని ఉన్న మహబూబాబాద్ లోక్‌సభ స్థానానికి రఘురామిరెడ్డి తండ్రి సురేందర్‌రెడ్డి నాలుగుసార్లు ప్రాతినిధ్యం వహించారు. రఘురామిరెడ్డి.. మంత్రి పొంగులేటికి వియ్యంకుడు కూడా. అభ్యర్థి ఎంపిక విషయంలో ముఖ్య నాయకుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. కరీంనగర్‌కు ప్రవీణ్‌రెడ్డి, వెలిచాల రాజేందర్‌రావు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఖమ్మంలో కాంగ్రెస్ బలంగా ఉండటం, ఉప ముఖ్యమంత్రి, మరో ఇద్దరు కీలక మంత్రులు ఉండటంతో అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించినా గెలుపు అవకాశాలపై ప్రభావం పడదనే అభిప్రాయాలను పార్టీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. కరీంనగర్ స్థానం.. దీనికి భిన్నం. ఇక్కడ సిటింగ్ ఎంపీ, భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్, మాజీ ఎంపీ, భారాస సీనియర్ నేత వినోద్‌కుమార్ పోటీలో ఉన్నారు. వీరిద్దరూ చాలా రోజుల నుంచే ప్రచారం ప్రారంభించారు. కాంగ్రెస్ మాత్రం అభ్యర్థిని ప్రకటించకుండానే ప్రచారం చేస్తోంది. అభ్యర్థి ఎంపికలో జాప్యంతో ఇప్పటికే నష్టం జరిగిందని, మరింత ఆలస్యమైతే మరింత నష్టం వాటిల్లుతుందనే ఆందోళన కరీంనగర్ కాంగ్రెస్ నాయకుల నుంచి వ్యక్తమవుతోంది.

# అహంకారమే ఓడించింది

**బీఆర్ఎస్‌పై గుత్తా ఘాటు వ్యాఖ్యలు**

**ఎవరిని పెట్టినా గెలుస్తారనుకున్నారు**

**ఇంకా పార్టీ నిర్మాణమే సరిగ్గా లేదు**

**విశ్వాసం లేకనే పార్టీని వీడుతున్న నేతలు**

**పార్టీలో సమన్వయలోపముంది**

**పార్టీ మారిన ఎమ్మెల్సీలపై సమీక్ష తరువాతే నిర్ణయం**

**మీడియాతో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**



**నల్లగొండ:** ఏకపక్షంగా.. మనం ఎవరిని పెట్టినా గెలుస్తామనే అహంకారంతో వ్యవహరించడం వల్లనే బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి విశ్లే షించారు. బీఆర్ఎస్ పార్టీలో సమన్వయలోపం ఉందని, బాధ్యతలు సరైన పద్ధతిలో లేవని ఆయన వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ అయినా, బీఆర్ఎస్ అయినా పార్టీకి ఇప్పటికీ సరైన నిర్మాణం లేదన్నారు. తన స్వగ్రామమైన నల్లగొండ జిల్లా ఊరుమడ్లలో శనివారం గుత్తా మీడియాతో మాట్లాడారు. బీఆ ర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేనే సుప్రీం అని, నియోజకవర్గానికి ఆయనే సీఎం అనే పద్ధతిని కేసీఆరే నడిపించారని ఆరోపించారు. ఎంపీలైతే వారి అభివృద్ధి నిధుల్లో రూ. 3. 5కోట్లు నియోజకవర్గాలకు ఇచ్చేయాలని, రూ. 1. 5 కోట్లు వారి దగ్గర పెట్టుకోవాలని, కార్యక్రమాలకు ఎమ్మెల్యే పిలిస్తేనే వెళ్లండి.. పిలవకపోతే వెళ్లకండి అని కేసీఆర్ చెప్పేవారని గుత్తా నిందించారు. ఎమ్మెల్సీల పరిస్థితి అయితే కరివేపాకు కంటే అధ్వానంగా - మిగతా 2వ పేజీలో

# జైపాల్, జానాను కాదు: సీఎం

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల జోలికొస్తే మా కార్యకర్తలు ఊరుకోరు**

**కారు కారా?నాకు పోయింది..**

**తుక్కు కింద తూకానికి అమ్మాల్సిందే**

**ఢిల్లీ మోదీ, గజ్వేల్ కేడీలిద్దరూ ప్రజలను వంచించారు**

**పంద్రాగస్టుకు రూ.రెండు లక్షల రుణమాఫీ,**

**వచ్చే సీజను నుంచి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తాం**

**ఏడుపాయల దుర్గమ్మ, మెదక్ చర్చి సాక్షిగా చెబుతున్నా..**

**బీఆర్ఎస్ నేతలు మెదక్ అభివృద్ధికి చేసిందేమీ లేదు**

**మెదక్ రోడ్ షోలో సీఎం రేవంత్‌రెడ్డి**



**సంగారెడ్డి:** 'కాంగ్రెస్ పార్టీ అంటే ఇరవై పెగ్గులేస్తే ఖాళీ అయ్యే రెండు లీటర్ల ఫుల్‌బాటిల్ కాదు.. 20 మంది ఎమ్మెల్యేలు తనతో టచ్‌లో ఉన్నారని కేసీఆర్ అంటున్నారు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కాపలా ఉన్నది జైపాల్ రెడ్డి, జానారెడ్డి కాదు.. మా ఎమ్మెల్యే లను టచ్ చేసి చూడు హైటెన్షన్ వైరుకు తగిలి మాడి మసై పోతావు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల జోలికొస్తే మా కార్యకర్తలు బట్టలూడదీసి కొడతారు' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శనివారం మెదక్‌లోని రాందాస్‌చౌర స్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో సీఎం ప్రసంగించారు. 'కేసీఆర్ నౌకరీ పోయి, నడుం విరిగి.. పార్టీ ఓడిపోయి.. ఏం చేయాలో తెలియక.. పిట్టల దొరలెక్క ఇంట్ల కూర్చొని భజన సంఘం ముందు కాంగ్రెస్ పనైపోయిందని అంటున్నాడు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతానంటున్నాడు. మోదీని తెచ్చుకుంటావో.. మోదీ తాతను తెచ్చుకుంటావో? చూస్తా. కేసీఆర్ పనైపోయింది.. కారు కారా?నాకు పోయింది.. బీఆర్ఎస్ దుకాణం బంద్ అయింది.. కారును తుక్కు కింద తూకానికి అమ్మాల్సిందే' అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

### మోదీ.. కేడీలు తోడు దొంగలు

తెలంగాణలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో గజ్వేల్ కేడీ పనైపోయిందని, ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలోని మోదీ పనైపోతుందని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. కేసీఆర్, మోదీలిద్దరూ మెదక్‌కు నయా పైసా ఇవ్వలేదని, ఇద్దరూ తోడుదొంగలేనన్నారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని వేసి రాష్ట్రంలోని లక్షలాది మంది పద్మశాలీల ఉపాధిపై కేంద్ర ప్రభుత్వం దెబ్బకొట్టిందని మండిపడ్డారు. తమ న్యాయమైన డిమాండ్‌ల కోసం ఢిల్లీలో నిరసన తెలిపిన వేలాది మంది రైతులపై ఉక్కుపాదం మోపిందన్నారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరింట ఐదు గ్యారంటీలను అమలు చేస్తే.. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో 25 లక్షల మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలను ఇచ్చారని గుర్తు చేశారు. సోయి లేని సన్నాసి.. దద్దమ్మ కేసీఆర్ మాత్రం - మిగతా 2వ పేజీలో

# కాంగ్రెస్‌కు ఓట్లడిగే హక్కు లేదు

**హామీల పేరిట ప్రజలను దగా చేసింది**

**వందరోజుల్లో గ్యారంటీల అమలు ఏమైంది?**

**ఎమ్మెల్యేలను కాపాడుకోలేని కేసీఆర్..**

**ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు?**

**తెలంగాణలో రేవంత్‌రెడ్డి బెయిళ్లు ఇప్పిస్తారా?**

**మీడియాతో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్:** తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయకుండా దగా చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో గ్యారంటీలు అమలు చేస్తామంటూ పెద్ద పెద్ద వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ వాటి అమలు విషయం ఏమైందో స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అవి అసలు కాంగ్రెస్ గ్యారంటీలా? గారడీలా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియమ్మ, ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, రాహుల్ గాంధీ రాజ్యం వస్తుందని రకరకాల రకాలుగా గ్యారంటీల పేరుతో గారడీ చేసి రేవంత్ రెడ్డి ఓట్లు దండుకున్నారని విమర్శించారు. ఇప్పుడు తల్లి ఎటు పోయింది, కొడుకు ఏమయ్యాడని నిలదీశారు. జూన్ 4 తోనే ఎన్నికల కోడ్ ముగుస్తుండగా, జూన్ 5 నుంచైనా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. మళ్లీ ఆగస్టు 15 నుంచి అంటూ మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు.

### ప్రజల దృష్టి మళ్లించేందుకు బీజేపీపై కేసీఆర్ విమర్శలు

తెలంగాణలో పీఎం మోదీ పట్ల పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్‌రెడ్డి బీజేపీలో చేరతారంటూ మాజీ - మిగతా 2వ పేజీలో

# 24 నుంచి కేసీఆర్ బస్సు యాత్ర

**మే 10వ తేదీ వరకు**

**17 రోజుల పాటు నిర్వహణ**

**చివరిగా వచ్చే నెల 10న**

**సిద్దిపేటలో బహిరంగ సభ**



**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 24వ తేదీ నుంచి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు బస్సు యాత్ర నిర్వహించనున్నారు. మే 10వ తేదీ వరకు కొనసాగే ఈ బస్సుయాత్రలో రోజూ సాయంత్రం ముఖ్య పట్టణాల్లో రోడ్‌షోలు నిర్వహించనున్నారు. మొత్తంగా 17 రోజుల పాటు జరిగే బస్సు యాత్రలో 21 చోట్ల రోడ్ షోలు నిర్వహించేలా షెడ్యూల్ ఖరారైంది. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో రోడ్ షోతో కేసీఆర్ ఎన్నికల ప్రచారం ప్రారంభమై.. సిద్దిపేటలో జరిగే సభతో ముగియనుంది. వేసవి తీవ్రత నేపథ్యంలో.. సాయంత్రం 5.30 గంటల తర్వాత ఈ రోడ్ షోలను ప్రారంభిస్తారు. రోడ్ షో ముగిశాక ఆయా ప్రాంతాల్లో స్థానికంగా రాత్రి బస చేస్తారు. బస్సు యాత్ర సాగే రూట్లలో ఉదయం పూట స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రైతుల పంట పొలాలు, కల్లాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేసీఆర్ - మిగతా 2వ పేజీలో





# మండు వేసవిలో ముంచెత్తిన వాన

**పలు జిల్లాల్లో భారీ వర్షాలు**

**మార్కెట్ యార్డుల్లో తడిసి ముద్దయిన ధాన్యం**

**వరి, మొక్కజొన్న, నువ్వుల పంటలకూ నష్టం**

**పదుల ఎకరాల్లో నేలరాలిన మామిడి**

**నష్టంపై నివేదిక కోరిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల**

**హైదరాబాద్:** రాష్ట్రంలో శనివారం ఉదయం అకాల వర్షాలు అన్నదాతలను హడలెత్తించాయి. తీవ్ర ఎండలు కాస్తున్న తరుణంలో.. ఈస్థాయి వర్షాలను ఊహించలేక తీవ్రంగా నష్టపోయారు. జనగామ జిల్లా నర్మెట్టలో రాష్ట్రంలోనే అత్యధికంగా 4.9 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలో 3.3, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలో 2.8 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, హనుమకొండ, వికారాబాద్ జిల్లాల్లోనూ ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వరి, మొక్కజొన్న, వేరుసెనగ, నువ్వులు, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. కోతకొచ్చిన మామిడి, నిమ్మ, బత్తాయి కాయలు రాలిపోయాయి. పిడుగుపాటుకు పశువులు మృత్యువాతపడ్డాయి. చాలా ప్రాంతాల్లో మధ్యాహ్నం నుంచి మళ్లీ ఎండ తీవ్రత మొదలైంది. దీంతో గాలిలో తేమశాతం పెరిగి తీవ్ర ఉక్కపోత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఖమ్మం జిల్లా వైరాలో 43.8, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 43.7, సూర్యాపేట జిల్లా మటంపల్లిలో 43.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలో ఆది, సోమవారాల్లోనూ కొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ తెలిపింది.

### వాలిన వరి.. రాలిన మామిడి

నారాయణపేట, కామారెడ్డి, నిజామాబాద్, నాగర్ కర్నూల్, యాదాద్రి, సిద్దిపేట, హనుమకొండ, జనగామ, వరంగల్, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, వనపర్తి, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ, గద్వాల జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోత దశలో ఉన్న వరి చేతికి రాకుండా పోగా.. మొక్కజొన్న కంకులు రాలిపోయాయి. పొలాల్లో నీరు చేరి వేరుసెనగ, పెసలు, మినుములు, పొద్దుతిరుగుడు, నువ్వులు, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. నీటిని బయటకు పంపేందుకు రైతులు నానా ప్రయాసలు పడుతున్నారు. సుమారు 100 ఎకరాల్లోని మామిడితోటల్లో కాయరాలింది. నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం బుద్వాన్‌పూర్‌లో పిడుగుపాటుకు మూడు గేదెలు చనిపోయాయి. రైతులు మార్కెట్‌యార్డులకు తీసుకొచ్చిన ధాన్యం, జొన్నలు, కందులు ఇతర పంట ఉత్పత్తులు తడిసి ముద్దయ్యాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, రోడ్లపై ఆరబోసిన వడ్లు నీటిపాలయ్యాయి. పలు జిల్లాల్లో ఇంకా ముసురుపట్టి ఉండడంతోపాటు వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్నదాతలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా పొలాల్లో - 2వ పేజీలో

# రేవంత్‌కూ ఆగస్టు సంక్షోభం..

**టీడీపీ మాదిరే ఆయనకూ ఆ సంక్షోభం తప్పదు: బీజేఎల్పీ నేత**

**మమ్మల్ని ముట్టుకుంటే ఏ వైర్లమో తెలుస్తుంది**

**కాంగ్రెస్ 14 సీట్లు గెలవకుంటే రేవంత్ రాజీనామా చేస్తారా**

**బీజేపీలోకి ఆదిలాబాద్ మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, నిర్మల్ కౌన్సిలర్లు**



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆగస్టు సంక్షోభం ఎదురుకాబోతోందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు నెలల్లో ఓటుకు కోట్లు కేసు విచారణకు వస్తుందని, ఆ తర్వాత గతంలో టీడీపీకి ఎదురైనట్టు ఆయన కూడా ఆగస్టు సంక్షోభాన్ని ఎదుర్కొంటారని జోస్యం చెప్పారు. ఎందుకంటే రేవంత్ కూడా ఎల్లో కాలేజీకి (టీడీపీకి) చెందిన వ్యక్తేనని గుర్తుచేశారు. రేవంత్ ఏమీ కరెంట్ తీగ కాదని, అలాగని వేరే వాళ్లు మల్లెతీగలు కాదని వ్యాఖ్యానించారు. శనివారం బీజేపీ కార్యాలయంలో మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీజేపీ ఎమ్మెల్యేలను ముట్టుకుని చూడాలని.. అప్పుడు తాము ఎలాంటి వైర్లమో తెలుస్తుందని చెప్పారు. ప్రధాని మోదీని విమర్శించే స్థాయి రేవంత్‌కు లేదని, పెద్దవాళ్లను విమర్శిస్తే పెద్దవాళ్లు కారని హితవుపలికారు. ఆకాశం మీద ఉమ్మి వేస్తే అది మొహం మీదే పడుతుందనే విషయాన్ని గ్రహిస్తే మంచిదన్నారు. రాష్ట్రంలో - 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, ఏప్రిల్ 21, 2024

# 24 నుంచి కేసీఆర్ బస్సు యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

సందర్శించనున్నట్టు బీఆర్ఎస్ తెలిపింది. ఇక బస చేసే ప్రాంతాల్లో విద్యార్థులు, యువత, మహిళలు, మైనారిటీలు, వివిధ సామాజిక వర్గాలతో కేసీఆర్ భేటీ అయ్యే అవకాశం ఉందని నేతలు చెప్తున్నారు.

**ఆ ఐదు స్థానాల్లో రోడ్ షోలు లేనట్టే..:** కేసీఆర్ ప్రచార షెడ్యూల్‌లో ఆదిలాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో కేసీఆర్ రోడ్ షోలు లేవు. అయితే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో బహిరంగ సభలు నిర్వహించే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్గాలు చెప్తున్నాయి. హైదరాబాద్ పరిసర లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుల రోడ్ షోలు ఉంటాయని పేర్కొంటున్నాయి.

**కేసీఆర్ రోడ్ షోల షెడ్యూల్ ఇదీ..:** ఈ నెల 24వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు కేసీఆర్ బస్సుయాత్ర చేయనున్నారు. ఆయా రోజుల్లో సాయంత్రం 5.30 నుంచి ఏడు గంటల మధ్య రోడ్ షోలు.. మిగతా సమయాల్లో రైతులను, వివిధ వర్గాల వారిని కలిసేలా షెడ్యూ ల్ ఖరారు చేశారు. రోడ్ షోల షెడ్యూల్‌ను చూస్తే.. ఏప్రిల్ 24న మిర్యాలగూడ, సూర్యాపేటలలో.. 25న భువనగిరిలో, 26న మహబూబ్‌నగర్‌లో, 27న నాగర్‌కర్నూల్‌లో, 28న వరంగల్‌లో, 29న ఖమ్మంలో, 30న తల్లాడ, కొత్తగూడెంలలో, మే 1న మహబూబాబాద్‌లో, 2న జమ్మికుంటలో, 3న రామగుండంలో, 4న మంచిర్యాలలో, 5న జగిత్యాలలో, 6న నిజామాబాద్‌లో, 7న కామారెడ్డి, మెదక్‌లలో, 8న నర్సాపూర్, పటాన్‌చెరులలో, 9న కరీంనగర్‌లో, 10న సిరిసిల్లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. చివరిగా 10వ తేదీనే సిద్దిపేటలో బహిరంగ సభ నిర్వహించనున్నారు.

# కాంగ్రెస్‌కు ఓట్లడిగే హక్కు లేదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం కేసీఆర్ మాట్లాడుతున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఎన్నికైన ప్రజాప్రతినిధుల వెన్నుపోట్లు, పార్టీ నుంచి వలసలు.. ఫోన్ ట్యాపింగ్ అంశం, కూతురు లిక్కర్ స్కాంతో అరెస్టు వంటి పరిణామాలతో బీఆర్ఎస్ పార్టీ సతమతమవుతోందని చెప్పారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు కేసీఆర్ మధ్యలో బీజేపీని విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు ఎమ్మెల్యేలను కాపాడుకోలేని పరిస్థితిలో కేసీఆర్.. ఏ ముఖం పెట్టుకుని ఎంపీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు.

**తెలంగాణలో రేవంత్ రెడ్డి బెయిళ్లు ఇప్పిస్తారా?:** కేసీఆర్ కుమార్తె కవితకు బెయిల్ ఇప్పించేందుకు బీజేపీ ఐదు సీట్లలో సుపారీ తీసుకుందంటూ రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగైతే తెలంగాణలో అన్నిరకాల బెయిళ్లను సీఎం ఇప్పిస్తారా అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలోనూ రేవంతే బెయిల్ ఇప్పిస్తారా?.. సమాధానం చెప్పాలన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు గతంలో వచ్చిన 40 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లోనూ బీజేపీ అత్యధిక ఎంపీ సీట్లను గెలుచుకుంటుందని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు బీ ఫాంను కిషన్ రెడ్డి అందజేశారు.

**'ఉచిత బస్సు' ఒక్కటే సర్వరోగ నివారణా?**

ఉచిత బస్సు ఒక్కటే అన్ని స్కీమ్‌లకు పరిష్కారమా అని కాంగ్రెస్ పార్టీ నేతలను కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం ప్రచారయాత్రలో భాగంగా బాగ్‌లింగంపల్లికి వచ్చిన ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. ఈ ఉచిత బస్సు ప్రయాణ హామీనే సర్వరోగ నివారిణి అన్నట్లుగా చెప్పి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ నేతలు ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు.

# మండు వేసవిలో ముంచెత్తిన వాన

(మొదటి పేజీ తరువాయి)

పంటలను రక్షించే దారి లేక తలలు పట్టుకున్నారు.

**రైతుల వారీగా నష్టం వివరాలివ్వాలి:** రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్లతో సిద్దిపేట, యాదాద్రి, నారాయణపేట, కామారెడ్డి, నిజామాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక నివేదికలు అందాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఉదయం ఆయన పంట నష్టాలపై వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్షించారు. 'దాదాపు 2,200 ఎకరాల వరకు వరి, మొక్కజొన్న, ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా నివేదిక అందింది. పంట నష్టం సంభవించిన ప్రాంతాలను వెంటనే సందర్శించి రైతు వారీగా పంట నష్టం వివరాలు వెంటనే నివేదిక అందజేయాలి. పంట నష్టాన్ని తగ్గించే విధంగా రైతులకు ముందు జాగ్రత్తలు సూచించాలి. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో సంబంధిత జిల్లాస్థాయి అధికారులు సమన్వయం చేసుకుంటూ మార్కెట్‌యార్డులు, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన పంట ఉత్పత్తులు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మార్కెట్ యార్డుల్లో ఇప్పటికే 2 లక్షలకుపైగా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాం' అని మంత్రి తెలిపారు.

# రేవంత్‌కూ ఆగస్టు సంక్షోభం..

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ అత్యధిక ఎంపీ సీట్లు గెలవబోతోందని, కాంగ్రెస్ 14 సీట్లు గెలవకుంటే రేవంత్ రాజీనామా చేస్తారా అని మహేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిస్తే తాను రాజకీయాల నుంచి తప్పు కుంటానని చెప్పారు. తాను ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రచారానికి ఎలా వెళ్తున్నారో ఆలోచించుకుంటే మంచిదన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ హుందాగా మాట్లాడటం లేదన్నారు. ఇటీవలి కాలంలో చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే ఆయనలో ఆందోళన, అభద్రతాభావం కనిపిస్తున్నాయన్నారు.

**బీజేపీలో పలువురి చేరిక:** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ శోభ సత్యనారాయణ గౌడ్, నిర్మల్ కౌన్సిలర్లు బిట్లింగ్ నవీన్, అదుముల్ల రమా పద్మాకర్, ఏడిపెల్లి నరేందర్, మాజీ కౌన్సిలర్ పోడెల్లి గణేష్, ఎంపీటీసీ దాసరి శ్రీనివాస్, కద్తాల్ సర్పంచ్ బర్మ నర్సయ్య, బొరిగం సర్పంచ్ రాజారెడ్డి, పలువురు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, మండల నాయకులు బీజేపీలో చేరారు. వారికి కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కాషాయ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 'మోదీ కుటుంబంలోకి వచ్చిన మీ అందరికీ స్వాగతం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని రాష్ట్రంలో అత్యధిక సీట్లలో గెలిపించాలి. మీ చేరికతో పార్టీ బలోపేతం అవుతుంది'అని చెప్పారు.

# అనన్యరెడ్డిని అభినందించిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు ఉన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ముఖ్యమంత్రికి ఆశీర్వాదం అందజేశారు. పేదల సంక్షేమానికి పాటుపడే కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని బ్రాహ్మణ ప్రతినిధులు స్పష్టం చేశారు.

**మహావీరుడి బోధనలు ఆచరణీయం:** శాంతియుత పోరాట పథంలో వర్ధమాన మహావీరుడి ఆధ్యాత్మిక బోధనలు ఆచరణీయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జైనుల ఆరాధ్య దైవం వర్ధమాన మహావీరుడి జయంతిని పురస్కరించుకొని సీఎం శుభాకాంక్షలు తెలిపారు.

# కుదిరిన రాజకీయ అవగాహన

**కాంగ్రెస్, సీపీఐ మధ్య కుదిరిన రాజకీయ అవగాహన**

**మఖ్దూం భవన్‌కు వెళ్లి చర్చలు జరిపిన భట్టి**

**కాంగ్రెస్‌కు మద్దతిస్తామని ప్రకటించిన సీపీఐ**

**భువనగిరిలో పోటీ చేసినా మద్దతని స్పష్టీకరణ**




**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ మధ్య పొత్తు ఓ కొలిక్కి వచ్చింది. శనివా రం సాయంత్రం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సీపీఐ రాష్ట్ర కార్యాలయమైన మఖ్దూం భవన్‌కు వెళ్లారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేసే అంశంపై సీపీఐ నేతలతో చర్చించారు. ఈ చర్చల్లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, పార్టీ నేతలు చాడ వెంకట్‌రెడ్డి, అజీజ్‌పాషా, పల్లా వెంకట్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రావు, బాలమల్లేశ్, వీఎస్.బోస్ పాల్గొన్నారు. చర్చల అనంతరం ఇరు పార్టీల నేతలు మీడియాతో మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో రెండు పార్టీలూ కలిసి పనిచే స్తాయని ప్రకటించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అన్ని లోక్‌సభ స్థానాల్లో తమ మద్దతు ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్ పతనావస్థ దశకు చేరుకుందని వ్యాఖ్యానించిన ఆయన బీజే పీని ఓడించేందుకు కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తా మని స్పష్టం చేశారు. ఇక భువనగిరిలో సీపీఎం పోటీ చేసినా తమ మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని స్పష్టం చేశారు. 'ఇద్దరం బలంగా ఉండి కలిసి ఉన్నప్పుడు పరిస్థితులు వేరు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో మాకు సీపీఎంతో పొత్తు లేదు. కాంగ్రెస్‌తో కలిసి పనిచేశాం. ఇప్పుడు వామ పక్షాల ఐక్యత పేరుతో మేం భువనగిరిలో సీపీ ఎంకు మద్దతిస్తే బీజేపీకి లాభం జరగొచ్చు. అందుకే మేం కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నాం. కానీ, ప్రజా సమస్యలపై పోరాటంలో సీపీఎంతో కలిసి పనిచేస్తామని వెల్లడించారు.

**సీపీఎంతో పొత్తుపై త్వరలోనే స్పష్టత: భట్టి**

మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సీపీఐ నేత లకు భట్టి కృతజ్ఞతలు తెలిపారు. సీపీఎంతో చర్చలు జరిపామని, భువనగిరి బరి నుంచి తప్పుకునే విషయంలో ఆలోచించి చెప్తామని వారు చెప్పారని అన్నారు. సీపీఎంతో పొత్తు విషయం త్వరలోనే తేలుతుందని వెల్లడించారు.

**పోటీనా... విరమణా?**

భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసేందుకే సీపీఎం మొగ్గుచూపుతున్న నేపథ్యంలో ఆ ఒక్కచోట మినహా రాష్ట్రంలోని 16 లోక్‌సభ స్థానా ల్లో సీపీఎం శ్రేణులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వనున్నాయి.

# జైపాల్, జానాను కాదు: సీఎం

(మొదటి పేజీ తరువాయి)

డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పేరు తో నిరుపేదలను వంచన చేశారన్నారు. రానున్న రోజుల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఒక్కో లబ్ధిదారుడికి ఐదు లక్షల చొప్పున రూ.20 వేల కోట్లతో 4.50 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తామని రేవంత్ హామీ ఇచ్చారు.

**ఒట్టేసి చెబుతున్నా..**

ఆగస్టు 15లోగా రూ.రెండు లక్షల రైతుల రుణమాఫీ చేసి తీరుతానని మెదక్ చర్చి.. ఏడుపాయల దుర్గమ్మ సాక్షిగా చెబుతున్నానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే వచ్చే సీజను నుంచి ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు, సీఎంగా పనిచేసిన కేసీఆర్‌లు దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వలేదన్నారు. దూలం లెక్క పెరిగితే సరిపోదని.. దూడకున్న జ్ఞానం ఉండాలంటూ హరీశ్‌పై విమర్శలు గుప్పించారు. పదేళ్లు అధికారంలో ఉండి చేయలేని ఈ సన్నాసులు.. వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీ లను అమలు చేసిన తమను దిగిపోవాలని అంటున్నారని చెప్పారు. దిగిపోమంటే దిగిపోవడానికి తాము మామూలుగా అధికారంలోకి రాలేదని, మీలాంటి వాళ్లను తొక్కుకుంటూ వచ్చామని స్పష్టం చేశారు. పదేళ్లు ఇక్కడే ఉంటామని, తమ ప్రభుత్వాన్ని దించేయడానికి ఎవరొస్తారో చూస్తానని అన్నారు.

**కష్టాల్లో ఉన్న కాంగ్రెస్‌ను మెదక్ ఆదరించింది**

కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు మెదక్ ప్రజలు ఆదరించారని రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఇక్కడి నుంచి ఇందిరమ్మను గెలిపించుకుని దేశానికి ప్రధానమంత్రిని చేశారని చెప్పారు. ఇందిరమ్మ బీహెచ్ఈఎల్, బీడీఎల్ వంటి పరిశ్రమలతోపాటు ఇక్రిశాట్ వంటి సంస్థలను స్థాపించి ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. 1999 నుంచి 2024 వరకు రెండున్నర దశాబ్దాలు మెదక్ నుంచి ప్రాతినిధ్యం వహించిన బీఆర్ఎస్ నేతలు ఇక్కడి ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు.



ఆలె నరేంద్ర మొదలుకుని కొత్త ప్రభాకర్‌రెడ్డి వరకు ఆ పార్టీ వారే ఇక్కడి నుంచి ఎంపీగా ఎన్నికవుతున్నారని.. వీరు ఒక్క పరిశ్రమనైనా తెచ్చారా? అని ప్రశ్నించారు. ఇప్పుడు బీఆర్ఎస్‌తోపాటు, బీజేపీ కూడా సిగ్గు లేకుండా ఓట్లు అడుగుతోందని, ఎన్నికలు రాగానే వాకిలి అలుకుతాం.. ముగ్గులేస్తాం.. ఇంటిని చక్కదిద్దుతామంటున్నాయని ఎద్దేవా చేశారు.

**కర్రుకాల్చి వాత పెట్టినా సిగ్గురాదా: పొంగులేటి**

రాష్ట్రంలో కేసీఆర్ పతనమైనప్పటికీ తానే ఇంకా సీఎం అనుకుంటూ వెర్రివాగుడు వాగుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు కర్రుకాల్చి ఫాంహౌస్‌కే పరిమితం చేసినా ఆయనలో మార్పు రావడం లేదన్నారు. కాంగ్రెస్ దిగిపోతుందని, 20 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మాట్లాడటం సిగ్గుచేటని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం కేసీఆర్ దుకాణం తెలంగాణలో బంద్ అవుతుందని, త్వరలో ఆయన బీజేపీలో చేరతారని జోస్యం చెప్పారు. కార్నర్ మీటింగ్‌లో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్‌రావు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హన్మంతరావు, మదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అహంకారమే ఓడించింది

(మొదటి పేజీ తరువాయి)

ఉండేదన్నారు.

**లిల్లీపుట్‌లను తయారుచేశారు..:** ఉద్యమకారుల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్‌లో చాలామంది కోటీశ్వరుల య్యారని గుత్తా ఆరోపించారు. నల్లగొండ జిల్లాలో కొందరు లిల్లీపుట్‌లను తయారుచేశారని విమర్శించారు. పల్లీ,బఠానీలు అమ్ముకునే నేతలు కోట్లకు పడగలెత్తారన్నా రు. తనను విమర్శించే బీఆర్ఎస్ నేతలు ఆత్మ విమ ర్శ చేసుకోవాలన్నారు. త్వరలో వారి బండారం బయటపెడతానని గుత్తా వెల్లడించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో భారీ అంచనాలు ఉన్నాయని.. ఖజానా ఖాళీగా ఉండడంతో కనీసం ఏడాదైనా ప్రభుత్వానికి టైమివ్వాలన్నారు.

**అందుకే పార్టీ పేకమేడలా కూలుతోంది**

జిల్లా పరిషత్ చైర్మన్ వంటి స్థానిక సంస్థల వారిది మరో గోస అని, మున్సిపల్ చైర్మన్ల అధికారాలు తీసి జిల్లా కలెక్టర్లకు అప్పగించారని, దాంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని గుత్తా చెప్పుకొచ్చారు. ఈ పద్ధతులే బీఆర్ఎస్ నిర్వీర్యానికి కారణమయ్యాయన్నారు. అందుకే అధికారం కోల్పోయిన మూడు నెలల్లోనే పార్టీ పేకమేడల్లా కూలిపోవాల్సి వచ్చిందని గుత్తా వ్యాఖ్యానించారు. పార్టీ ఎవరికి నాయకత్వ బాధ్యతలు అప్పగించిందో, ఎవరిని మంత్రులను చేసిందో వారి వల్లే నష్టం జరిగిందని గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 30 నుంచి 35 మందిని మార్చితే ప్రభుత్వం వచ్చేదనే అభిప్రాయం చాలామందికి ఉందన్నారు.

**నేను, హరీశ్ ఎన్నోమార్లు చెప్పాం**

ఏ రాజకీయ పార్టీ అయినా గెలిచినా ఓడినా, అందుకు కారణాలేంటనే సమీక్ష చేసుకోవాల్సిన బ్యాధ్యత ఉందనీ, ఈ విషయాలను తాను, హరీశ్‌రావు కేటీఆర్‌కు చాలాసార్లు చెప్పామని గుత్తా తెలిపారు. అయితే కేసీఆర్‌కు చెప్పే అవకాశం ఇవ్వలేదన్నారు. తనకు ఏ పార్టీలో చేరాల్సిన అవసరం లేదని, తన కుమారుడు అమిత్‌రెడ్డి ప్రస్తుతం వ్యాపారాలు చేసుకుంటున్నారని చెప్పారు. సమయం వచ్చినప్పుడే ఆలోచన చేస్తారన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నందున తనకు పార్టీ ఉండదన్నారు. పార్టీ వీడిన ఎమ్మెల్సీలపై అనర్హత వేటు విషయంలో న్యాయపరమైన, అధికార సమీక్ష తరువాత చట్ట ప్రకారమే నిర్ణయం తీసుకుంటామన్నారు.

# మెదక్ అభివృద్ధిని చూపించడానికి సిద్ధం

**సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్**


**నాడు మెదక్ జిల్లాకు నిధులు తరలిస్తున్నారని విమర్శించారు.. ఇప్పుడేమో అభివృద్ధి చేయలేదంటారా?**

**కేసీఆర్ కృషివల్లే ఈ ప్రాంతంలో అభివృద్ధి**

**సమస్యలపై నిలదీస్తే అసహనమెందుకు?**

**గజ్వేల్:** మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూపించడానికి సిద్ధంగా ఉన్నానని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ చేశారు. ఈ నియోజకవర్గంలో ఇందిరా గాంధీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ముఖ్యమంత్రి చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. అభివృద్ధి అంతా ఉమ్మడి మెదక్ జిల్లాలోనే జరిగిందని, సిద్దిపేట, గజ్వేల్‌కు నిధులు తరలించుకుపోయారని ఆరోపించిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు మాట మార్చడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా, మెదక్ సభలో అసహనంతో తన మూర?త్వాన్ని చాటుకున్నారని ధ్వజమెత్తారు. గజ్వేల్‌లో శనివారం హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ మెదక్‌లో చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. కేసీఆర్ కృషి వల్లే ఈ ప్రాంతానికి మంచినీరు, సాగునీరు అందాయని గుర్తు చేశారు. గజ్వేల్, సిద్దిపేట ప్రాంతాలకు రైల్వేలైన్ తేవడమే కాకుండా, రెండు వర్సిటీలను తెచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని చెప్పారు.

**ప్రజలకు పాలనా సౌలభ్యం కల్పించాం..:** ఉమ్మడి మెదక్ జిల్లాలో సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల ను ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలన సౌలభ్యాన్ని కల్పించామని హరీశ్ అన్నారు. దూలమోలె పెరిగాడని రేవంత్ తన పై వ్యాఖ్యలు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన క్కూడా తిట్లు వస్తాయని, కానీ అలా మాట్లాడాలంటే సంస్కారం అడ్డం వస్తుందని చెప్పారు. పార్టీలు మారినవారి పై తక్షణమే అనర్హత వేటువేస్తామని రాహుల్ గాంధీ మేనిఫెస్టో లో పెడితే.. రేవంత్‌రెడ్డి మాత్రం పార్టీలు మారడానికి వ స్తున్నవారికి కండువాలు కప్పే పనిలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ఆడుతున్న అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఇ వ్వొచ్చని దుయ్యబట్టారు. బీసీలతో పాటు మాదిగలకు రేవంత్‌రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. 17 పార్లమెంట్ స్థానాల్లో 3 ఎస్సీలకు కేటాయించగా.. అందులో మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కసీటు కూడా ఇవ్వలేదన్నారు. మల్లన్నసాగర్‌పై గతంలో తప్పుడు విమర్శలు చేసిన సీఎం నేడు ఇక్కడి నుంచి మంచినీటిని హైదరాబాద్‌కు తీసుకెళ్లడానికి వేగంగా పైప్‌లైన్ నిర్మాణం చేపట్టే లా ఆదేశాలిచ్చారని తెలిపారు. కేసీఆర్ కృషి వల్లే మల్లన్నసాగర్ హైదరాబాద్ తాగునీటికి ప్రత్యేకమైన వనరుగా మారిందన్నారు. మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డిపై కూడా తప్పు డు విమర్శలు చేస్తున్నారని, ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పోటీ చేస్తున్నారని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి కొడంగల్ నుంచి మల్కాజ్‌గిరికి వచ్చి ఎంపీగా పోటీ చేయలేదా అని ప్రశ్నించారు.



**గురుకులాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం:** గురుకుల పాఠశాలల నిర్వహణ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న కలుషిత ఆహారం సంఘటనలపై 'ఎక్స్' వేదికగా శనివారం స్పందించారు. 'భువనగిరి గురుకుల హాస్టల్లో కలుషిత ఆహారం తిని చనిపోయిన ప్రశాంత్ ఉదంతాన్ని మరవక ముందే మరో ఫుడ్ పాయిజన్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం 11 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారు. గురుకుల పాఠశాలల పట్ల కాంగ్రెస్ అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఈ ఉదంతాలు అద్దం పడుతున్నా యి. ఇలాంటి ఘటనలు పున రావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు న్నాం' అని హరీశ్ పేర్కొ న్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఐసీటీ కంప్యూటర్ టీచర్లకు 3 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

**రూ.25 వేల పరిహారం ఇవ్వాలి**

వడగళ్ల వానలవల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని హరీశ్ డిమాండ్ చేశారు. ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పుకున్న సీఎం రేవంత్ ప్రజలను కలిసింది ఒక్కసారి మాత్రమేనని అన్నారు. ఆయనకు క్రికెట్ మ్యాచ్‌లను చూసేందుకు ఉన్న తీరిక రైతులను పరామర్శించడానికి మాత్రం లేదని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆశీర్వదిస్తే నాన్నలాగా ప్రజాసేవ చేస్తా

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

కంటోన్మెంట్, ఏప్రిల్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు ప్రచారంలో అపూర్వ స్పందన లభిస్తోంది. తాజాగా ఆరోవార్డులో నివేదిత . మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్ తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు ప్రచారంలో భాగంగా. సిఖ్ విలేజ్ తో పాటు పలు కాలనీలు, బస్తీల్లో ప్రజలను కలుస్తూ ముందుకు సాగారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ బాగోగులను నివేదిత అడిగి తెలుసుకున్నారు. ఒకే ఏడాదిలో ఇద్దరిని కోల్పోయిన సాయన్న కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. తనను ఆశీర్వదిస్తే సాయన్నలాగే ప్రజాసేవ చేస్తానని నివేదిత తెలిపారు. ప్రచారంలో బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ కాలనీకి మిషన్ భగీరథ నీళ్లు

**కాలనీవాసులకు తాగునీటి సమస్య పరిష్కారం**

**కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి**



మహేశ్వరం: ఏప్రిల్20 (వాయిస్ టుడే) తుక్కుగూడ మున్సిపాలిటీ, ఒకటో వార్డు దేవేందర్ నగర్ కాలనీలోని త్రాగునీటి కొరతతో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి మిషన్ భగీరథ నీళ్లు అందించిన కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి. కౌన్సిలర్ మాట్లాడుతూ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంకు కూడ సరిగ్గా లేకపోవడంతో, గత సంవత్సరం కాలంగా నీటి కొరత తీవ్రం కావడంతో, హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడి, మామిడిపల్లి గ్రామ పరిధిలోని మిషన్ భగీరథ ట్యాంక్ నుండి 200 మీటర్ల పైప్ లైన్ వేయించి త్రాగునీటిని కాలనీ ప్రజలకు అందించడం జరిగింది. గత కొంతకాలంగా ఒకటో వార్డు దేవేందర్ నగర్ కాలనీలో మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయలేదని, కాలనీవాసులందరికీ కూడా నీటి సౌకర్యం కల్పించడం జరిగిందనివార్డు కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి అన్నారు.

# పాఠశాల సిబ్బందికి ఆర్థిక సహాయం అందించిన శ్రీరంగం ఫౌండేషన్



కూకట్ పల్లి, ఏప్రిల్ 20(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజ కుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు మరియు పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగంని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం మార్చి నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతుల మీదుగా పాఠశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఇండిపెండెంట్ కాంటెస్ట్ ఎమ్మెల్యే మొహమ్మద్ మహబూబ్ ఆలమ్..




జూబ్లీహిల్స్ ఏప్రిల్ 20 (వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ ఇండిపెండెంట్ కాంటెస్ట్ ఎమ్మెల్యే గా పోటీ చేసిన మమ్మద్ ఆలమ్ శనివారం రోజున యూసుఫ్ గూడా లోని కాంగ్రెస్ పార్టీ నుండి సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దానం నాగేందర్ చేతుల మీదగా కాంగ్రెస్ మూడు రంగుల కండువా వేసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# ఘనంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి :ఏప్రిల్ 20(వాయిస్ టుడే) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్బంగా మూసాపేట్ డివిజన్ లో డివిజన్ తెదేపా కంటెస్టెంట్ కార్పొరేటర్ ఉప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో వారి ఆఫీస్ దగ్గర కేక్ కట్ చేసి తమ అధినాయకుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఉప్పు రాము మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రము లో ఐటీ రంగాన్ని రాష్ట్రనికి తెచ్చి ఎంతో మందికి ఉపాధి కల్పించారాని ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న ఎన్నికలలో నారా చంద్రబాబు సారద్యం లో కూటమి విజయం సాధిస్తారని ఆశభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో నాగేష్, పూర్ణ, గణపతి, మల్లేష్, దేవా, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ ధరలతో నిత్యవసర సరుకులు

**భారత్ ఆట, భారత రైస్ కు మంచి డిమాండ్**

**పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వర్కులు అందజేసిన నరేందర్ బాబు**




బండ్లగూడ జాగిర్,ఏప్రిల్ 20, (వాయిస్ టుడే ) కేంద్రా ప్రభుత్వం నుండి రాయితీ ధరలకు లభించే పలు రకాల నిత్యావసర సరుకులకు మంచి ఆదరణ లభిస్తుంది. శనివారం అభ్యుదయ నగర్ కాలనీకి చెందిన ప్రజలు బియ్యం, ఛనగ పప్పు, గోధుమ పిండి,పలు రకాల వస్తువులను కొనుగోలు చేసారు. ప్రముఖ పర్యావరణ మరియు సామాజిక వేత్త నరేందర్ బాబు. మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు మరియు వాటర్ లైన్ మ్యాన్ సిబ్బందికి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ బాబు మాట్లాడుతు. వృద్ధి అసోసియేట్స్ వారి షాప్ బండ్లగూడ జాగీర్ లోని టైమ్స్ స్కూల్ దగ్గరలో ఉందని, ప్రజలు రాయితీ ధరలపై నిత్యావసర సరుకులు కొనుగోలు చేయ వచ్చునని ఆయన తెలిపారు. వస్తువులు కొనుగోలు చేసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్,కాలనీ ప్రజలు ఉన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో బిఆర్ఎస్‌కు షాక్



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 20) : టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి సమక్షంలో కుత్బుల్లాపూర్ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్లు తంగా లక్ష్మా రెడ్డి, కే. జైరాం, మాజీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రషీద్, సీనియర్ నాయకులు వల్లెపు కృష్ణ గౌడ్, మీర్జా రషీద్ బేగ్, మువ్వా రవికిరణ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# మహావీర్ జయంతి సందర్భంగా మాంసపు దుకాణాలు బంద్

## మటన్, చికెన్, చేపలు విక్రాలు నిర్వహిస్తే జరిమానా తప్పదు

## జిల్లా కలెక్టర్ అండ్ మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ

బండ్లగూడ జాగిర్,ఏప్రిల్ 20, (వాయిస్ టుడే ) మహావీర్ జయంతి సందర్భంగా పట్టణంలో మాంసాహారాలు విక్రయించవద్దని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, నార్సింగి మున్సిపల్ కమిషనర్ తో పాటు బీజేఎంసీ కమిషనర్, మునిసిపల్ ఎస్సై ఆదేశాలు జారీ చేశారు. అధికారుల ఆదేశాలు బేఖాతారు చేస్తూ మూగ జీవులను వధించి మాంసం విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలతో పాటు భారీగా జరిమానాలు విధించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# బ్రాహ్మణులను అవమాన పరచకండి

## గోగులపాటి కృష్ణమోహన్ విజ్ఞప్తి




కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 20) : భారతదేశంలో సనాతన ధర్మంపై అన్యమతస్తులు కొన్ని వందల సంవత్సరాలుగా నానా రకాలుగా దాడులు చేస్తున్నా ఇంకా సనాతన ధర్మం ఫరిడవిఌతుంది అంటే అందుకు కారణం బ్రాహ్మణులే అని, అలాంటి బ్రాహ్మణులను అవమాన పరచడం హేయమైన చర్య అని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. పిఠాపురం దగ్గర నాగుల పల్లి గ్రామంలో పెళ్లి లో ఒక బ్రాహ్మణుని పలు రకాలుగా అవమానపరుస్తూ వైరల్ అవుతున్న వీడియో పట్ల గోగులపాటి కృష్ణమోహన్ స్పందించారు. అగ్రవర్ణాలుగా గుర్తించబడిన బ్రాహ్మణులు అణగారిన వర్గంగా జీవిస్తున్నారని. రిజర్వేషన్ల పుణ్యమా విద్యా ఉద్యోగాలకు దూరమైన బ్రాహ్మణులు ముఖ్యంగా కులవృత్తి మీద ఆధారపడ్డ వారు జీవితం గడపడం చాలా దుర్భరంగా మారిందని. వీటికి తోడు సంఘంలో అవమానాలు ఎక్కువయ్యావని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమాలు టీవీ సీరియల్ లో బ్రాహ్మణులను జోకర్లుగా చూపిస్తూ అవహేళన అపహాస్యం చేస్తుండడమే ఆకతాయిలకు అవకాశం గా మారిందని, బ్రాహ్మణులపై కక్ష సాధింపు చర్యలు అవమానాలు ఇలాగే కొనసాగితే బ్రాహ్మణ అట్రాసిటీ కోసం న్యాయపోరాటం చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ సంఘటన పట్ల ఆవేదన వ్యక్తపరుస్తూ దోషులను గుర్తించి న్యాయపరమైన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# నాచారంలో చలివేంద్రాని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):- నాచారం బస్టాండ్ లో తెలంగాణ ఎక్స్ సర్వీస్ మ్యాన్ అసోసియేషన్ మరియు ఎస్ ఎస్ ఎస్ యువసేన వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ప్రారంభించిన మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి లిమరియు ఎక్స సర్వీస్ మ్యాన్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్ రెడ్డి ,మల్ల రెడ్డి ,వెంకటేశ్వర్ల ,రవీందర్ ,సంతోష్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి ,శంసుందర్ రెడ్డి ,హరి దాస్ ,మరియు నాచారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ ,కృష్ణ రెడ్డి ,రామ్ రెడ్డి ,నాచారం డివిజన్ ఇంచార్జి చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,నూతలకంటి రాజు ,ప్రకాష్ రెడ్డి ,మహేష్ యాదవ్ ,రమేష్ గౌడ్ మేతకు శ్రీనివాస్ రెడ్డి ,నెమలికొండ సునీల్ రెడ్డి ,ఉమ ,క్రాంతి ,నరేష్ ,అశ్వద్ధామ రెడ్డి,బాలు యాదవ్ ,రేవంత్ ,సుజాత, చందు,రజ్య ,పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించండి

**- ఉప్పల్ ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ప్రతి ఒక్కరు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఉప్పల్‌లోని న్యూ శాంతినగర్ లో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం పరమేశ్వర్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బజార్ జగనాథ్ గౌడ్, తెల్కల మోహన్ రెడ్డి,ఈగ అంజన్న,తుమ్మల దేవి రెడ్డి లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,వర్కల మధన్ గౌడ్, గొరిగే నగేష్,పాశికంటి నాగరాజు,గొరిగే మహేష్,రామ్ రెడ్డి, సిలివేరు ప్రేమ్, పాలడుగు లక్ష్మణ్, గొరిగే జాంగీర్,జనగాం రామకృష్ణ,వెంకటేష్ సెట్,అన్వార్ భాయ్,ఆల్వాల భాస్కర్, అలుగుల అనీల్ కుమార్ ఈగ రాజేష్, గుమిడెల్లి కృష్ణ, ముదిగొండ రవి, భూత్కూర్ రాజు,పన్ బాలయ్య, సుబ్బా రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చిన్న, నవీన్, నర్సింహా రెడ్డి,సాయి, మీనపల్లి కిషోర్, హరి యాదవ్, గుమిడెల్లి కిషోర్, రవి, గిరి, మంద సుమన్ రెడ్డి, మాశెట్టి రాఘవేంద్ర గుప్తా, ఆఫ్జల్, సారంగా రాజు, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి, జిత్తు రెడ్డి, బాబు,కన్నమైన నరేష్ ,రేణుక ,కవిత ,పీరంభి ,అనిత ,రుతమ ,సుశీల , మమతా ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# బేగంబజార్లో దొరికే టిఫిన్ డబ్బాలకు మోసపోవద్దు

**దానం నాగేందర్ హాట్ కామెంట్స్....**

**యూసుఫ్ గూడా లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు..**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యూసుఫ్ గూడా లోని బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దానం నాగేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని బూత్ కమిటీ సభ్యుల ను ఉద్దేశించి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ బంజారాహిల్స్ సనత్ నగర్ ఎస్సార్ నగర్ పిఎస్ లో ఎప్పుడు ఒక పార్టీకి చెందిన నేతలు మరో పార్టీ పోయిన విమర్శలు చేసుకుంటూ కేసులని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఉంటారని ఎద్దేవా చేశారు. బిజెపి అభ్యర్థి ఇంతవరకు ఈ నియోజకవర్గం లో చేసింది ఏమీ లేదని అందుకే ఈసారి కాంగ్రెస్ని గెలిపించాలని కోరారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఒక సైనికుడుగా పని చేయాలని భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారం ..స్థానికంగా ఉన్న మాగంటి గోపీనాథ్ బేగం బజార్ నుండి హొల్సేల్గా తీసుకొని వచ్చిన డబ్బాలు మరియు చీరలు ఇస్తే మోసపోవద్దని. .త్వరలో సీఎం రేవంత్ రెడ్డి పట్టుచీరలే మహిళలకు అందజేస్తారని తెలిపారు..ఈ కార్యక్రమంలో..రాజ్యసభ మెంబర్ అనిల్ కుమార్, అజారుద్దీన్, శ్రీశైలం యాదవ్. నవీన్ యాదవ్, కార్పొరేటర్లు .. సీఎన్ రెడ్డి, బాబా పసియోద్దీన్, వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, స్పోర్ట్స్ చైర్మన్ అసదుద్దీన్. తదితరులు పాల్గొన్నారు

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 21 ఏప్రిల్ 2024



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజలు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 20) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని శనివారం తన నివాసం వద్ద పలు బస్తీలకు చెందిన ప్రజలు, నాయకులు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్థానికంగా ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని, బస్తీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు.



## ప్రజలను మభ్య పెట్టద్దు.

### ఎన్సిపి అధ్యక్షులు సునీల్ జాదవ్

సికింద్రాబాద్ ఏప్రిల్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని నేషనల్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ జాదవ్ ఆకాంక్షించారు. కానీ సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెట్టొద్దని సూచించారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎన్సిపి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర సదస్సులో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్‌ను నియమించినందుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునీల్ జాదవ్ మాట్లాడుతూ అనుభవం లేని నాయకులు అధికారంలోకి రావడం వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని విమర్శించారు. ప్రశ్నించే గొంతుగా తమ పార్టీ ముందుంటుందని తెలిపారు. లోక్సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు కైవసం చేసుకుంటామని, హైదరాబాద్లో ఓవైసీ పరిపాలన తరిమికొడతామన్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్ర సాయి వరకు కమిటీలను వేసి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. పార్టీలో అత్యధికంగా యువతకు అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో బేషరథ్, ఎండి కలీం, మధ్యల శ్రీనివాస్, విట్టల్ నాయక్, బింగి రాములు, రామాచారి, రెడ్డి వేణుగోపాల్, సుంకర నరేష్, మహిపాల్ రెడ్డి, గవ్వల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ తక్కువ ఖర్చులు ఎక్కువ

### పెన్షన్ పెంచాలని రిటైర్డ్ ఉద్యోగుల ఆవేదన

సికింద్రాబాద్ ఏప్రిల్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆర్టీసీలో రిటైర్డ్ అయిన ఎంప్లాయిస్ కు తక్కువ పెన్షన్తో ఎక్కువ ఖర్చులతో ఇబ్బంది పడుతున్నామని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వయసులో వచ్చే రోగాలకే అధిక మొత్తాని వెచ్చిస్తున్నామని తక్కువ పెన్షన్ ఎటు సరిపోడం లేదని పేర్కొంది. పెన్షన్ దారులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేసింది. శనివారం రాంనగర్ లలిత నగర్ కమిటీ హాల్ లో పి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సీనియర్ సిటిజన్స్ ఫోరం సమావేశానికి ఫోరం అధ్యక్షులు సుధాకర్, అధ్యక్ష కార్యదర్శులు ఎం వి కృష్ణ, కే నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. టి ఎస్ ఆర్ టి సి నుండి రావలసిన 25 నెలల లీవ్ ఎన్కాష్మెంట్ తో పాటు ఇతర బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ లో రిటైర్డ్ ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో నాగిరెడ్డి, చెన్నయ్య, జి కృష్ణ, రామ్ భగవాన్ తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల రిటైర్డ్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

## ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్‌గా ఆకున మౌనిక తిరుపతి యాదవ్ నియామకం



సికింద్రాబాద్, ఏప్రిల్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ వనపర్తి జిల్లా చైర్మెన్ గా శాఖాపూర్ మాజీ సర్పంచ్ ఆకున మౌనిక తిరుపతి యాదవ్ ను నియమిస్తున్నట్లు తెలంగాణ స్టేట్ చైర్మన్ వల్దాస్ చంద్రశేఖర్ గౌడ్ ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. వినియోగదారులకు సేవలు అందించాలని ఉద్దేశంతో నేషనల్ చైర్మన్ సాయి రమేష్ గౌడ్ సూచన మేరకు మౌనికను నియమిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులకు చట్టపరంగా ఉన్న హక్కుల పట్ల అవగాహన లేక అనేకమంది నష్టపోతున్నారని అటువంటి వారి పక్షాన పోరాడి న్యాయం అందే విధంగా చూడడమే ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ లక్ష్యమని తెలంగాణ స్టేట్ చైర్మన్ వల్దాస్ చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. త్వరలోనే సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగే సమావేశంలో మౌనిక తిరుపతి యాదవ్ ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఓయులో ముగిసిన టెక్నోస్మానియా 2024 వేడుకలు



సికింద్రాబాద్, ఏప్రిల్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న టెక్నోస్మానియా 2024 వేడుకలు శనివారంతో ముగిసాయి. ఈ వేడుకలలో భాగంగా శనివారం పలు విభాగాలలో పోటీలు నిర్వహించారు. జనరల్ క్విజ్, డిబేట్, దాండియా తదితర అంశాలలో పోటీలు జరిగాయి, 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ గ్రీన్ ఫార్మా' అనే అంశంపై యూరో మెడికేర్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ రాజమౌళి, 'రీసెంట్ ఇన్నోవేషన్స్ ఇన్ ప్రాసెస్ ఇంజినీరింగ్ అండ్ న్యూట్రిషన్ ఆఫ్ ఫుడ్' అనే అంశంపై ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సంజయ్ ఠాకూర్లు అతిథి ఉపన్యాసాలు వెలువరించారు. అనంతరం సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. టెక్నోస్మానియా 2024 సందర్భంగా వివిధ అంశాలలో జరిగిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓఎస్డి టు వీసీ ప్రొఫెసర్ రెడ్యానాయక్, బాలనటి ఆహన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ ఫుడ్ టెక్నాలజీ, కెమికల్ టెక్నాలజీ, టెక్స్టైల్ టెక్నాలజీ వంటి విలువైన కోర్సులు ఉన్న ఈ కళాశాల ఎంతో గొప్పదని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం సాధించడం అంత సులువు కాదని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషిన్ లెర్నింగ్ వంటి కోర్సులు వచ్చి ఎన్నో మార్పులు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. ప్రతీ ఐదేళ్లకు ఉద్యోగ అవసరాలు, వేగవంతంగా మార్పు చెందుతున్నాయన్నారు. ఆ వేగాన్ని అందుకోవడం అంత సులభం కాదని గుర్తు చేశారు. వచ్చే 25 ఏళ్లలో జీవనగమనమే మారబోతోందని, దానికి తగినట్లు మన నైపుణ్యాలు కూడా అప్డేట్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థిగా ఉన్నప్పుడే మన సామర్థ్యాలపై మనకు స్పష్టత ఉండాలని చెప్పారు. ఇలాంటి వేడుకల నిర్వహణతో విద్యార్థుల మధ్య స్నేహభావం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఇతర సృజనాత్మకత కలిగిన అంశాలపై కూడా దృష్టిసారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింత సాయిలు, టెక్నోస్మానియా కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీనునాయక్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రమేష్ కుమార్, ప్రొఫెసర్లు బసవరావు, రాజం, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ ఏ. పరుశురాం, డాక్టర్ పరమేశ్వర్లు, డాక్టర్ సాదం ఐలయ్య, డాక్టర్ వి. భాస్కర్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ అనిత, డాక్టర్ కవిత, డాక్టర్ ధీరజ్, రేణు, స్టూడెంట్ కోఆర్డినేటర్లు రేగ శ్యాంసుందర్, మాధవి, ఆకాశ్, అఖిల, ముఖేశ్, సాహిత్య, సూరిదుర్గ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ముప్పిడి మధుకర్

కంటోన్మెంట్, ఏప్రిల్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్ శనివారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు బిఆర్ఎస్ బాయ్ బాయ్ చెప్పి కాంగ్రెస్ లో చేరిన ముప్పిడి మధుకర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ముప్పిడి మధుకర్ తో పాటు శేఖర్ ముదిరాజ్, భాస్కర్ ముదిరాజ్, భారతి రెడ్డి తదితరులు ఉన్నారు. ముప్పిడి మధుకర్ ఎమ్మెల్యే సాయన్నకి ముఖ్య అనుచరుడుగా ముఖ్య శిష్యుడుగా అలాగే ప్రస్తుత మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి మాజీ మంత్రి మల్లారెడ్డి కి అత్యంత సన్నిహితుడు కావడం విశేషం ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పరిచయం ఇప్పటిది కాదని టిడిపిలో ఉన్నప్పటినుండి అనుబంధం వారితో నాకు ఉందని వారు తెలిపారు

## వార్డు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన శ్రీ గణేష్



కంటోన్మెంట్, ఏప్రిల్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డ్-3 కారా?నాలో వార్డ్ పార్టీ కార్యాలయాన్ని కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే తాను మరియు మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలిచిన వెంటనే ఇందిరమ్మ స్ఫూర్తితో రాహుల్ గాంధీ అడుగుజాడల్లో, సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించిన శ్రీధర్ రెడ్డి, నివేదిత

### బురదలో కాదు దళంలో ఉండాలి

### జంపు జలానీలకు చురుకలు అంటించిన శ్రీధర్ రెడ్డి




కంటోన్మెంట్, ఏప్రిల్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ ప్రచార రథాలను. ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి నివేదిత తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కంటోన్మెంట్ నియోజకవర్గంకు సాయన్న చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు పార్టీ మారిన నేతలు బురదలో కాదు దళంలో ఉండాలని చురకలాంటించారు సాయన్న కూతురుగా కాకుండా మన కూతురుగా భావించి నిండు మనసుతో కంటోన్మెంట్ ప్రజలు ఆశీర్వదించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ప్రజలందరి దీవెనలతో కంటోన్మెంట్ లో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ఆమెఅన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి బోర్డు సభ్యులు పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యామ్ కుమార్, లోకనాథ్, అనిత ప్రభాకర్ ,నళిని కిరణ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల హరి, నరసింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్షలు మే 26న

### మే ఆరో తారీకులోపు పరీక్ష ఫీజు చెల్లించాలి

ఇబ్రహీంపట్నం: ఏప్రిల్20 (వాయిస్ టుడే) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్1 పరీక్ష ఫీజు మే 6వ తేదీలోపు చెల్లించాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ప్రభు, డాక్టర్ జి నాగోజి తెలిపారు. బిఏ, బీకాం విద్యార్థులు పేపరుకు 150 రూపాయల చొప్పున చెల్లించాలన్నారు. బీఎస్సీ కంప్యూటర్ విద్యార్థులు పేపర్ కు150, ప్రాక్టికల్ పరీక్షలకు అదనంగా 150 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సెమిస్టర్1 పరీక్షలు వచ్చేనెల 26 నుంచి జూన్ ఒకటవ తారీఖు వరకు జరుగుతాయని తెలిపారు.



## మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు తెలిపిన హైమద్ అలీ

కరీంనగర్ ఏప్రిల్ 20(వాయిస్ టుడే )ఇటీవల నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ గా నియమితులైన హైమద్ అలీ నేడు నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. ఏ. మొసీన్ కలిసి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. తనకు కేటాయించిన ఈ పదవి పట్ల బాధ్యతగా వ్యవహరిస్తానని, ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం మైనారిటీలను ప్రత్యేకంగా ఓటు అభ్యర్థించడంతోపాటు వారికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తానని పొన్నం ప్రభాకర్ హైమద్ అలీ తెలియజేశారు. మైనారిటీల సంక్షేమం పట్ల గతంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలపై విస్తృత ప్రచారం చేయాలని పొన్నం ఆదేశించారు.

## కొత్త ఓటర్ కార్డు లు వెంటనే పంపిణీ చేయండి

### జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించిన బిజెపి నేతలు పొన్న వెంకటరమణ, నాంపల్లి శ్రీనివాస్



కరీంనగర్ ఏప్రిల్ 20(వాయిస్ టుడే )కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లో కొత్తగా మొదటిసారి ఓటు నమోదు చేయించుకున్న యువ ఓటర్లకు ప్రతి ఒక్కరికి ఓటర్ కార్డులు వెంటనే అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ ఎఫైర్స్ కమిటీ మెంబర్ పొన్న వెంకటరమణ, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్ లు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతిపత్రం సమర్పించారు. అలాగే పలు ఎన్నికల అంశాల ను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు . ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## సివిల్స్ ర్యాంకర్ సహనకు స్టడీ సర్కిల్ డైరెక్టర్ అభినందనలు



కరీంనగర్ ఏప్రిల్ 20(వాయిస్ టుడే )ఇటీవల వెలువడిన సివిల్స్ ఫలితాల్లో 739వ ర్యాంకు సాధించిన సహనను కరీంనగర్ జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ అభినందించారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో వారి నివాసానికి వెళ్లి శాలువా, పుష్పగుచ్ఛంతో ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ ను సందర్శించి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో స్ఫూర్తి నింపాలని ఆమెను కోరారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిద్దాం

## బుక్య తిరుపతి నాయక్ విజ్ఞప్తి



కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 20( వాయిస్ టుడే): కొత్తపెల్లి మండలం చింతకుంట గ్రామం బూత్ కమిటీ మరియు ముఖ్య కార్యకర్తల సమావేశానికి కొత్తపల్లి వాయిస్ ఎంపీపీ భూక్య తిరుపతినాయక్ హాజరు అయ్యి మాట్లాడుతూ కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందనీ, అయితే కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది అన్నారు. కాంగ్రెస్ వాగ్దానం చేసిన రుణమాఫీ, రైతుబంధు, కరెంట్, సాగు తాగునీళ్లు, పంట కొనుగోలు, గిట్టుబాటు ధర జాడనే లేదుఅని అన్నారు . సంక్షేమ రాజ్యం పోయింది-సంక్షోభ రాజ్యంనడుస్తున్నది. కాంగ్రెస్ వద్దు-కేసీఆర్ ముద్దు"అని ప్రజలంటున్నరు. బీఆర్ఎస్ కు శ్వాస, ఊపిరి,పునాది కార్యకర్తలే కొందరు నాయకులు తల్లిలాంటి పార్టీని వదలివెళ్లారు,కార్యకర్తలు మాత్రం బలంగా ఉన్నరు.

మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ను అత్యధిక ఓట్లతో గెలిపిద్దాం, ప్రతి ఇంటికి వెళ్లికాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాకపోగా రాష్ట్రం ఈ నాలుగు నెలల్లోనే తీవ్ర కరువు బారినపడిం దన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 2లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని,రైతుబంధును 15వేలకు,పింఛన్లను 4వేలకు పెంచుతామని చెప్పి మర్చిపోయారని విమర్శించారు. కరెంట్, సాగు, తాగునీళ్ల సరఫరా సరిగ్గా లేక,పంట కొనుగోళ్లు, గిట్టుబాటు ధర,బోనస్ జాడనే లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మహానేత "సంక్షేమ రాజ్యం పోయింది-సంక్షోభ రాజ్యం" నడుస్తున్నదని,"కాంగ్రెస్ వద్దు-కేసీఆర్ ముద్దు"అని అన్ని వర్గాల ప్రజలు అంటున్నారన్నారు. బీఆర్ఎస్ కు కార్యకర్తలే శ్వాస, ఊపిరి, పునాది అని చెప్పారు.కొందరు నాయకులు తల్లిలాంటి పార్టీని వీడి వెళ్లారని, కార్యకర్తలు మాత్రం అలాగే ఉన్నారని,వారే బీఆర్ఎస్ కు బలం అని వివరించారు.మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ బీఆర్ఎస్ అభ్యర్థివినోద్ కుమార్ ను భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి మండల యువజన విభాగం అధ్యక్షులు గుర్రాల జయప్రకాశ్ రెడ్డి మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రేణిగుంట రాజు గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సోమిరెడ్డి లచ్చిరెడ్డి టిఆర్ఎస్ నాయకులు సుజాత, స్వప్న, శ్రీకాంత్, ప్రదీప్, మహేష్, సలీం, రమేష్, మారుతి, యాదగిరి, భూమేష్, రాజు, మల్లేశం, శంకర్, బుజ్జన్న,ఇర్ఫాన్, సిద్ధి, అస్త్రం పాల్గొన్నారు



## పార్లమెంటు సభ్యత్వం బండి సంజయ్‌కు పునారావాస కేంద్రమా..?

### విభజన చట్టంలోని హామీలను ఎందుకు నెరవేర్చలేదు

### కరీంనగర్ ఎంపీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన వినోద్ కుమార్

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 20( వాయిస్ టుడే): తెలంగాణ తెచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఢిల్లీలో ఉండాల్సిన అవసరం కచ్చితంగా ఉందని కరీంనగర్ లోకసభ బిఆర్ ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ పార్లమెంటు స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్ కుమార్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ పార్లమెంటు లో నవోదయ విద్యాలయం గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. తెలంగాణపై ప్రేమ ఉన్న పార్టీ బీఅర్ఎస్ ఒక్కటే అని వెల్లడించారు. విభజన చట్టంలోని హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల కొసం బీఅర్ఎస్ పార్టీ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో గెలవాలని ఆశభావం వ్యక్తం చేసినారు. తను గత ప్రభుత్వంలోఎంపిగా ఉంటే నవోదయ విద్యాలయాలు తీసుకువచ్చే వాడినని వెల్లడించారు.కరీంనగర్ అభివృద్ధికి వెయ్యి కోట్లు తీసుకువచ్చానని గుర్తు చేశారు. తెలంగాణా కోసం ఆరాటపడే పార్టీ బిఆర్ఎస్ ఒక్కటే అని అన్నారు. పార్లమెంటు సభ్యత్వం బండి సంజయ్ కి పునారావాస కేంద్రమా..?బండి సంజయ్ ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడిపోయినా ఎంపీగా పోటిచేయడానికి..? అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు . కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన నాలుగు నెలలలోనే కాంగ్రెస్ పాలన పై విరక్తి వచ్చిందని అన్నారు. తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనలు కాపాడేది బిఆర్ ఎస్ పార్టీ ఒక్కటే అని వెల్లడించారు .బిఆర్ఎస్ పార్టీకి ప్రజాధారణ తగ్గలేదని అన్నారు .వినోద్ కుమార్ తోనే గతంలో కరీంనగర్ అభివృద్ధి జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, హుజురాబాద్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎండీ జమీలొద్దీన్ పాల్గొన్నారు.

## వాకర్స్‌తో సరదాగా బోయినపల్లి వినోద్ కుమార్, పాడి కౌశిక్ రెడ్డి



వాయిస్ టుడే – హుజురాబాద్: పార్లమెంటులో తెలంగాణ ప్రజల గొంతుకగా బోయినపల్లి వినోద్ కుమార్ ఉంటారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాల మైదానం ఆవరణలో మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా వినోద్ కుమార్ తెలంగాణ ఏర్పాటు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చారని అన్నారు. గతంలో బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన గుర్తు చేశారు. ఉప్పల్ బ్రిడ్జి, బిజిగిరిషరీఫ్ బ్రిడ్జి తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. కరీంనగర్ కి రైల్వే ఏర్పాటులో కూడా కీలకపాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. అభివృద్ధిలో భాగంగా హుజురాబాద్ గ్రౌండ్ ను కూడా మినీ స్టేడియం చేయడం కోసం పది కోట్లు వెచ్చించారని, పనులు జరుగుతుండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనులు నిలిపివేయడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయాల్సి ఉండగా వాటిని అభివృద్ధి చేస్తుండగా అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి కోసం చేసిన పనులు కొన్ని ఇప్పటికి మధ్యలోనే ఉన్నాయని వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపే ప్రయత్నం చేస్తే మరో ఉద్యమం మొదలుపెట్టక తప్పదని హెచ్చరించారు. బండి సంజయ్ ఎంపీగా ఉండి నియోజకవర్గానికి తట్టెడు మన్నైనా పోశాడా అని ప్రశ్నించారు. కనీసం ఐదు సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా హుజురాబాద్ నియోజకవర్గానికి రాలేదన్నారు. టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పురోగమనం వైపు అడుగులు వేస్తే కాంగ్రెస్ పాలనలో తిరోగమనం వైపు పోతుందని అన్నారు. కరీంనగర్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ పంచ న్యాయాలకు ప్రజలనుండి విశేష స్పందన

### ప్రజలు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారు

### సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 20( వాయిస్ టుడే): కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ రోడ్డు లోని వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి గడప గడపకు పంచ న్యాయాలు కార్యక్రమం ద్వారా పాద యాత్ర చేసుకుంటూ పంచ న్యాయాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు పరచనున్న పంచ న్యాయాల పట్ల ప్రజలలో మంచి స్పందన వస్తోందని నరేందర్ రెడ్డి అన్నారు. పది సంవత్సరాల బిజెపి పాలన పై ప్రజలు విసుగు చెందారని బండి సంజయ్ కుమార్ గత అయిదేళ్లలో ఏమీ చేయని అసమర్థ ఎంపిగా మిగిలి పోయాడని ఏ ముఖం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడుగుతారని ప్రజలు అంటున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పార్టీ మునిగి పోయిన నావ అని బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేస్తే ఓటు వృథా అవుతుందన్న విషయం ప్రజలలో ఉందని నరేందర్ రెడ్డి అన్నారు. కేంద్రంలో కూడా ప్రజా పాలన రావలసిన అవసరం ఉందని చెప్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేస్తూ మార్కెట్ రోడ్డు,ప్రధాన కూరగాయల మార్కెట్,గంజి రోడ్డు,అన్నపూర్ణ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో పాదయాత్ర చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ భాద్యుడు దన్న సింగ్, అబ్దుల్ రహేమాన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఎండి చాంద్, కుర్ర పోచయ్య, బత్తిని చంద్రయ్య, దండి రవీందర్, లాయక్,షబానా మహమ్మద్, పెద్దిగారి తిరుపతి, అస్తపురం రమేష్, బషీర్,భారీ,ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతిరెడ్డి, మహాలక్ష్మి, తిరుమల,పద్మ, సలిమొద్దున్,ఆమెర్,షేహెన్షా,మోసర్ల రాంరెడ్డి, శ్రీరాముల రమేష్,సతీష్ రావు,దీకొండ శేఖర్,కిరణ్ రెడ్డి, ఇమ్రాన్, అశ్రఫ్,ఖలీల్,ఆంజనేయులు,మాసుం ఖాన్, మామిడి సత్యనారాయణ రెడ్డి, కటకం కృష్ణ, జిలకర రమేష్, మంద మహేష్ పాల్గొన్నారు.



## వాహన తనిఖీల్లో, వేరు వేరు ఘటనల్లో సరైన ఆధారాలు లేని 88,49,000 /- నగదు పట్టివేత

### కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్

కరీంనగర్ ఏప్రిల్ 20(వాయిస్ టుడే )పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని 88,49,000 రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ వన్ టౌన్ పరిధిలోని రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో కరీంనగర్ అశోక్ నగర్ కు చెందిన ఉప్పుల రాఘవ చారి, తండ్రి కుమారస్వామి,హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన సూరోజు రమేష్, తండ్రి రాజా రత్నం ల నుండి 71,00,000 రూపాయలు పట్టుబడగా, కరీంనగర్ టూ టౌన్ పరిధిలోని ఐబీ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ అశోక్ నగర్ కు చెందిన అంకిత్ తివారి, తండ్రి గజధర్ వయసు 20 సంవత్సరాలు, వద్ద నుండి 2,60,000 రూపాయలు పట్టుబడగా, గీతాభవన్ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ సుభాష్ నగర్ కు చెందిన దామెర అరుణ్ కుమార్, తండ్రి బాలయ్య నుండి 14,89,000 రూపాయలు పట్టుబడగా మొత్తం డబ్బును స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని టౌన్ ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జె.సరిలాల్, కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే స్తాయి బండి సంజయ్‌కి లేదు: పద్మాకర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 20( వాయిస్ టుడే): ఎంపీ బండి సంజయ్ కుమార్ పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్తాయి లేదు అని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి అన్నాడు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ తో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ లో బిజెపి పార్టీలో చేరిన వారు పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం అన్నారు. పొన్నం ప్రభాకర్ ఒక కడిగిన ముత్యం లాంటి వారు. గడిచిన 5 ఎండ్లలో బండి సంజయ్ చేసింది కేవలం తీగలగుట్ట పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం మాత్రమే, ఆ పనులూ అరకొరగా జరుగుతున్నాయి.బండి కి హిందీ రాదు, ఇంగ్లీష్ అసలే రాదు, ఇక పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై ఎలా వివరిస్తారు. మా నాయకుడు పొన్నం ప్రభాకర్ కు అనుచిత వ్యాఖ్యలు, అభ్యంతర వ్యాఖ్యలు చేయడం తెలియదు, వారు సంస్కారం కలిగిన వ్యక్తి. బిజెపి నాయకులు మాతో వస్తె పొన్నం చేసిన అభివృద్ధిని చూపిస్తాం. రాబోయే ఎన్నికల్లో బండి సంజయ్ ఓటమి ఖాయం అన్నారు. పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ .పొన్నం ప్రభాకర్ పై వ్యాఖ్యలు చేసే బిజెపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి.ఎన్నికల అనంతరం ఎర్ర గడ్డలో బండి కి గది సిద్ధం. హుస్నాబాద్ లో బిజెపి అభ్యర్థికి డిపాజిట్ రాలేదు. బండి సంజయ్ గతంలో కార్పొరేటర్ గా ఉన్నప్పుడు నాటి యంపి పొన్నం వద్దకు దొడ్డి దారిన వచ్చి పనులు చేయించుకున్నారు. మతం పేరుతో రాజకీయం చేసే మోడీ రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతుంటే బిజెపి నాయకులకు సిగ్గనిపించటం లేదా అని ప్రశ్నించారు.ఈసమావేశంలో నాయకులు రహమతుస్సేన్, హైమద్ అలీ, ఎస్ ఏ మోసిన్, రామిడి తిరుపతి, ధన్నా సింగ్, బొబ్బిలి విక్టర్, కుంబాల రాజ్ కుమార్, ఆమీర్, సిరికొండ శివప్రసాద్ , గంగుల దిలీప్, పోరండ్ల రమేష్ పాల్గొన్నారు.

## కరీంనగర్ లోక్ సభ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా జమ్మికుంట వాసి నామినేషన్




వాయిస్ టుడే – జమ్మికుంట: కరీంనగర్ లోక్ సభ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా జమ్మికుంటకు చెందిన రాపోల్ రామ్ కుమార్ భరద్వాజ్ శనివారం కరీంనగర్ కలెక్టరేట్ లో తన నామినేషన్ పత్రాలు దాఖలాలు చేశారు. రాపోల్ రామ్ కుమార్ భరద్వాజ్ పాత్రికేయుడిగా నియోజకవర్గంలో ప్రజలకు సుపరిచితుడు.విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయని నమ్మి ప్రజల సమస్యలను చట్టసభల్లో వినిపిస్తే త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని తానూ రాజకీయాల్లోకి వచ్చానని పార్లమెంట్ సభ్యుడిగా తనను గెలిపిస్తే ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి శాయశక్తులా కృషిచేస్తానని రాపోల్ రామ్ కుమార్ భరద్వాజ్ అన్నారు.

## 750 గ్రాముల గంజాయి పట్టివేత ఇద్దరు అరెస్టు



పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్. 20 (వాయిస్ టుడే) గోదావరిఖని: టాస్క్ ఫోర్స్ పోలీసులు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకతీయ నగర్ లోని ఒక ఇంట్లో గంజాయి ఉన్నదనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రవి ప్రసాద్ సిబ్బంది తో కలిసి ఇంటిని తనిఖీ చేయగా 750 గ్రాములు డ్రై గంజాయి లభించింది. అనంతరం అక్కడ ఉన్న ఇద్దరినీ విచారించగ వారి పేర్లు బీరవేని అబిలాష్,గండ్రేటి కార్తీక్ అని తెలిపి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో అమ్ముతానని తెలపడం జరిగింది. ఇంట్లో లభించిన గంజాయి స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ కోసం. బిరనేని అభిలాష్ కాకతీయ నగర్ గోదావరిఖని గండ్రేటి కార్తిక్,:హనుమాన్ నగర్ గోదావరిఖని. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.



## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 20( వాయిస్ టుడే): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య ఆధ్వర్యాన తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 74.వ. జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా వుందని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని రేపు ఆంధ్రప్రదేశ్ లో జరుగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి తిరిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజల మద్దతుతో ఎన్నిక కావాలని, నేటి అవినీతి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అందుకు తగిన సమయం ఆసన్నమైందనిఅన్నారు. దేశంలోనే పెద్ద అవినీతి పరుడు జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొన్న విషయం మరువలేనిదని,చంద్రబాబు పాలనలో నిర్మించిన అమరావతి రాజధాని లేకుండా చేసిన దగాకోరు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు ఈ ఎన్నికలు మరచిపోని విదంగా ఘన మైన గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో కళ్యాడపు ఆగయ్య, వంచ శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల వెంకటయ్య, దామెర సత్యం, సంధభోయిన రాజేశం, తీగట్ల రమేష్ కుమార్, రోడ్డ శ్రీధర్, ఎర్రోజు హయగ్రివచారీ, తాటికొండ శేఖర్, సాయిల్ల రాజమల్లయ్య, బొలుమల్ల సదానందం, రోడ్డ శ్రీనివాస్, బోట్ల భారతమ్మ, వేముల రాజేశం, సాన రామేశ్వర్ రెడ్డి, ఉప్పు నారాయణ, భోగ సీతయ్య, దేశ నరేందర్ దత్తు,వెల్మల లక్ష్మణ్ రావు, బుర్ర రాంచంద్రం గౌడ్, కృష్ణ కుంభా పార్కర్, మేకల రాయమలు, ఉల్లేందుల నర్సయ్య పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న వెలిచాల



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 20 :కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు తన కుమార్తెతో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు. శనివారం స్వామివారిని దర్శించుకుని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గర్భ గుడిలోకి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజేందర్ రావు వెంట ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తీక్ తదితరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం: డీఎఫ్ఓ వెంకన్న



కరీంనగర్ ఏప్రిల్ 20(వాయిస్ టుడే )విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరమని డీఎఫ్ఒ వెంకన్న పేర్కొన్నారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ విద్యార్థులకు ప్రమాదాల నివారణపై అవగాహనతో పాటు మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా బయటపడాలో తెలిపే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడి కేంద్రం వార్షికోత్సవం



చందుర్తి వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 20:రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని అంగన్వాడి కేంద్రం వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వార్షికోత్సవంలో పాటలకు చిన్నారి విద్యార్థులు విద్యార్థులు చేసిన నృత్యాలు తల్లిదండ్రులను చూపర్లను ఎంతగానో ఆనందింప చేశాయి. అనంతరం అంగన్వాడి ఉపాధ్యాయురాలు అడిగిన జీకే ప్రశ్నలకు విద్యార్థిని విద్యార్థులు టక్కు టక్కున సమాధానాలు చెప్పడంతో చిన్నారుల తల్లిదండ్రులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు పుష్పలత, సహాయకురాలు మంజుల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్ రెడ్డి, నవీన, శ్రీలత, కృష్ణ, చిన్నారి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు



# వడ్లకు బోనస్ రూ.500లు ఇవ్వలేనోళ్లు
# 30 వేల కోట్ల రుణమాఫీ చేస్తానంటే నమ్మేదెలా?

**రైతుల కోసం రూ.700 కోట్లు ఖర్చు చేసి తాలు, తరుగు లేకుండా వడ్లు కొనలేరా?**

**6 గ్యారంటీల అమలు పెద్ద బోగస్**

**ఓడిపోయిన బిడ్డకు, వినోద్ కు పదవులిచ్చినోళ్లు... పునరావాసం గురించి మాట్లాడటం సిగ్గు చేటు**

**కాంగ్రెస్ కూటమికి ప్రధాని అభ్యర్థి ఎవరో చెప్పే ధైర్యం కూడా లేదు.**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగిన బండి సంజయ్ కుమార్**

**సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు**



కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 20( వాయిస్ టుడే): వడ్లకు రూ.500 రూపాయల బోనస్ ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రూ.30 వేల కోట్లను మాఫీ చేస్తామంటే నమ్మేదెవరని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వానలతో కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు తడిసిపోతున్నాయని, గతంలో ఇచ్చిన హామీ మేరకు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లను కొనుగోలు చేయడానికి రూ.700 కోట్లు ఖర్చు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. ఆ నిధులను కూడా సమకూర్చలేని ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానంటే రైతులెవరూ నమ్మడం లేదన్నారు. జీతాలు, అప్పులు చెల్లించడానికే నెలనెలా రూ.11 వేల కోట్లను సమకూర్చలేక అపసోపాలు పడుతున్న ప్రభుత్వం వద్ద రూ.30 వేల కోట్ల రుణమాఫీ ఎట్లా చేస్తుందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. మోసాలు చేయడంలో కాంగ్రెస్ నేతలు కేసీఆర్ ను మించి పోయారన్నారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో చొప్పదండి నియోజకవర్గంలోని వెలిచాలకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన బండి సంజయ్. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ బీజేపీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన చొప్పదండి నియోజకవర్గ నాయకులకు స్వాగతం. ఈ దేశం అభివృద్ధి చెందాలంటే, పేదల బతుకులు బాగుపడాలంటే మోదీయే ప్రధానిగా ఉండాలని భావించి కరీంనగర్ లో బీజేపీని గెలిపించేందుకు సిద్దమై ఇతర పార్టీల నుండి వస్తున్న నేతలకు మనస్పూర్తిగా స్వాగతం పలుకుతున్నా. మొన్నటి ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వంద రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను నమ్మి గెలిపిస్తే అధికారంలోకి వచ్చాక నమ్మక ద్రోహం చేసింది. ఇయాళ కరీంనగర్ జిల్లాలో ఎప్పుడు వర్షం పడతదో తెల్వని పరిస్థితి. ఇతర జిల్లాల్లో వానలు పడి వడ్లు తడిసిపోతున్నయ్. వడ్లకు బోనస్ ఇస్తామన్నరు. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల టన్నుల వడ్లు పండినయ్. బోనస్ ఇయ్యాలంటే క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలంటే రూ.3,500 కోట్లు కావాలి. అట్లాగే పత్తి, మిర్చి, మొక్క జొన్నసహా ఇతర పంటలకు మరో రూ.1500 కోట్లు కావాలి. అట్లాగే తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లు కొనాలంటే ప్రభుత్వం రూ.700 కోట్లు ఖర్చవుతాయి. ఎందుకంటే తాలు, తరుగు, తేమ పేరుతో క్వింటాలుకు సగటున 5 కిలోలు చొప్పున రైతులు నష్టపోతున్నరు. ఈ లెక్కన బోనస్ కోసం రూ.5 వేలు కోట్లు, తాలు, తరుగు లేకుండా రూ.700 కోట్లు ఖర్చు పెడితే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించే వాళ్లు. కానీ అదేమీ చేయకుండా రైతులను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెలా? రుణమాఫీ చేయాలంటే రూ.30 వేల కోట్లు అవసరం. ప్రభుత్వ ఖజానాలో నయా పైసా లేదు. జీతాలు, అప్పుల కోసమే నెలనెలా రూ.11 వేల కోట్లు సమకూర్చలేక అపసోపాలు పడుతున్నరు. మరి రుణమాఫీ ఎట్లా చేస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలే. మోసాలు చేయడంలో కాంగ్రెస్ నేతలు కేసీఆర్ ను మించి పోయారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నా అన్నారు. వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతున్నరు. కొనుగోలు కేంద్రాల వద్ద సరైన సౌకర్యాలు లేవు. వెంటనే యుద్ద ప్రాతిపదికన ఇచ్చిన మాట ప్రకారం బోనస్ ఇచ్చి వడ్లను కొంటారా? లేదా? స్పష్టం చేయాలి. అట్లాగే తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లను కనీస మద్దతు ధరతోపాటు అదనంగా బోనస్ ఇచ్చి వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నా అన్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన బండి సంజయ్ ఎంపీగా పోటీ చేయడానికి కరీంనగర్ పునరావాస కేంద్రమా? అంటూ వినోద్, గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ. ఆ మాట అనడానికి సిగ్గుండాలే. ఎంపీగా బిడ్డ ఓడిపోతే ఎమ్మెల్సీ సీటు ఇచ్చారు. వినోద్ కుమార్ లక్ష ఓట్లతో ఓడిపోతే ప్రణాళిక సంఘం ఛైర్మన్ ఇచ్చారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన కొప్పుల ఈశ్వర్ కు ఎంపీ సీటిచ్చారు. మరి వాటినేం అంటారు? నేను లోకల్. వినోద్ నాన్ లోకల్. సిట్టింగ్ ఎంపీని. మరి ఎవరికి పునరావాస కేంద్రమో ప్రజలు ఆలోచించాలి. ఇవన్నీ గమనించే ప్రజలు గత ఎన్నికల్లో బీఆర్ఎస్ చెంప చెళ్లు మన్పించినా వాళ్లకు సిగ్గు రాలేదు. ప్రభుత్వాన్ని కూల్చాలనే ఉద్దేశం బీజేపీకి లేదు. గతంలో బీఆర్ఎస్ నుండి, ఇప్పుడు కాంగ్రెస్ నుండి పలువురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరుతామని ఆసక్తి చూపుతున్నా. ఆ పదవులకు రాజీనామా చేసి వస్తేనే బీజేపీలో చేర్చుకుంటామని చెప్పినం. ఎందుకంటే బీజేపీ సిద్దాంతాలు, విధానాలున్న పార్టీ. గతంలో ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి బీజేపీలో చేర్చుకున్న విషయాన్ని మర్చిపోవద్దు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ప్రధాన ప్రత్యర్థే లేదు. 17కు 17 సీట్లు గెలవబోతున్నాం. కరీంనగర్ లో నన్ను ఓడగొట్టడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కలిసి పనిచేస్తున్నరు. డబ్బులు వెదజల్లుతున్నరు. కాంగ్రెస్ శ్రేణులే ఈ విషయాన్ని నాకు చెబుతూ ఎవరెన్ని కుట్రలు చేసినా మీకే ఓటేస్తామని చెబుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు రెండో స్థానం కోసమే పోటీ పడుతున్నారు. బీజేపీ బంపర్ మెజారిటీతో కరీంనగర్ సీటును కైవసం చేసుకోబోతోంది.దేశంతో

పాటు రాష్ట్రంలోనూ ఎక్కడ చూసినా బీజేపీ గాలి వీస్తోంది. మోదీ హవా నడుస్తోంది. కాంగ్రెస్ పరిస్థితి చూస్తే జాలేస్తోంది. నామినేషన్లు ప్రారంభమైన తరువాత కూడా ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే దొరకడం లేదు. దేశంలో కాంగ్రెస్ కూటమికి కెప్టెన్(ప్రధాని) లేకుండానే బరిలో దిగుతోంది. ఇక్కడ టీం సభ్యులే కరువయ్యారు. ఇగ కరీంనగర్ లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచే అవకాశాలే లేవు. ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రావు. పొరపాటున కరీంనగర్ లో గెలిస్తే బీఆర్ఎస్ తెలంగాణలో ఎక్కువ సీట్లు గెలుచుకుంటుంది. అందుకే దేశంలో జరిగే ఇండియన్ పొలిటికల్ లీగ్(ఐపీఎల్) పోటీల్లో 400 సీట్లతో మోదీ ఐపీఎల్ కప్ ను కైవసం చేసుకున హ్యాట్రిక్ సాధించబోతున్నారు. నేనడుగుతున్నా కరీంనగర్ లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నడైనా ప్రజా సమస్యలపై కొట్లాడారా? ఇక్కడున్న మంత్రి గత ఐదేళ్లలో ఎన్నడైనా ప్రజల కోసం ఉద్యమాలు చేశారా? నేను ప్రజల కోసం నిరంతరం కొట్లాడిన. జైలుకుపోయిన. నాపై 109 కేసులు పెట్టినా భయపడకుండా కేసీఆర్ ను గద్దె దించే దాకా పోరాడిన. హిందుగాళ్లు బొందుగాళ్లని హేళన చేసిన కేసీఆర్ చెంప చెళ్లు మన్పించిన చరిత్ర కరీంనగర్ ప్రజలది.నాస్తికుల నోట కూడా జై శ్రీరాం అన్పించిన చరిత్ర తెలంగాణ ప్రజలది. కాంగ్రెస్ పార్టీ పీఎఫ్ఐ లాంటి ఉగ్రవాద సంస్థలను పెంచి పోషిస్తుంటే వాళ్లకు వ్యతిరేకంగా కొట్లాడుతున్న ఏకైక పార్టీ బీజేపీ. దేశంలో, రాష్టంలో గుంట నక్కలన్నీ ఏకమైనా బీజేపీ సింహం మాదిరిగా సింగిల్ గా పోటీ చేస్తోంది. మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు.

## గురుకుల సీటు సాధించిన విద్యార్థులను అభినందించిన జెడ్పిటిసి నాగం కుమార్



చందుర్తి వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 20:రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు తెలంగాణ గురుకుల సీటు సాధించిన లింగాల ఆశ్రిత రొండి వేరొనిక విద్యార్థులను అభినందించిన చందుర్తి మండల జెడ్పిటిసి నాగం కుమార్ పాఠశాల కరస్పాండెంట్ చెన్నమనేని రాజేశ్వరరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నంత చదువులు చదివి జాబు సాధించాలని అయిన తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మమతా శిరీష నిత్య మానస శోభా సోని తిరుపతి. ఈ కార్యక్రమంలో లింగల రవి, ఈసారి శ్రీనివాస్, ఫోన్ చెట్టి వెంకటేష్,వైస్ ఎంపీపీ మందల అభిరం,చంటి ప్రసాద్, పులి నారాయణ,మాదాడి కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## లోన్ యాప్ వేధింపులతో యువకుడు మృతి



పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 20 (వాయిస్ టుడే) గోదావరిఖని: విద్యానగర్లో నివాసముంటున్న గాలి పెళ్లి జయవర్ధన్ 24 సంవత్సరాలు ఐటిఐ వరకు చదువుకొని ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నాడు జయవర్ధన్ గత సంవత్సరం కిందట తన మిత్రుడు అభిలాష్ కు మధ్యవర్తిగా ఉండి రాము అనే అతని వద్ద లక్ష రూపాయలు ఇప్పించగా అందుకు అభిలాస్ రూపాయలు 80000. తిరిగి చెల్లించినాడు అనంతరం గత రెండు నెలల కిందట మృతుడు జయవర్ధన్ రెడ్డి మరియు నావి లోన్ ఆప్ ద్వారా 31,000 తీసుకున్నాడు అనంతరం మృతులు జయవర్ధన్ తను తీసుకున్న డబ్బులు విషయం తన తండ్రి. తిరుపతికి తెలిపినాడు కానీ మృతులు జయవర్ధన్. నిన్న రోజున రాత్రి 8:20 ప్రాంతంలో తన యొక్క ఇంట్లో ఎవరు లేని సమయంలో వంట రూమ్ లో గల రేకుల షెడ్డు కు చీరతో ఉరివేసుకొని వేలాడుచుండగా అప్పుడే ఇంటికి వచ్చిన తన, తల్లి గమనించి కిందికి దించి తన యొక్క భర్త తిరుపతికి ఫోన్ చేసి తెలుపగా వెంటనే ఆటోలో చికిత్స గురించి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నిన్న రాత్రి 9 గంటల 20 నిమిషాల ప్రాంతంలో చనిపోయినాడు అని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన ఎస్సై టీ. శ్రీనివాస్



## ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 20: శనివారం రోజున ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి,పోలీస్ స్టేషన్లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకొని నేరాల నియాత్రణకు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...

పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు ,సిబ్బంది విధులు నిర్వహించాలని, బ్లూకోట్స్ ,పెట్రో కార్ సిబ్బంది 24 గంటలపాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించే వారి పై పూర్తి నిఘా ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు,స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు.గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలన్నారు.లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో జిల్లా , కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్,రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు.

# అప్రమత్తత, ఆలోచన, అవగాహన వల్లే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలం

**మొబైల్ ఫోన్ కి వచ్చే అనుమానిత సందేశాలు, లింకులు నమ్మవద్దు**

**సైబర్ నేరానికి గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయండి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 20:ప్రజల అప్రమత్తత, ఆలోచన, అవగాహన వల్లే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని జిల్లా ఎస్పీ తెలిపారు.తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతోనే సైబర్ నేరాల్ల వలలో పడవద్దని,మొబైల్ ఫోన్ కి వచ్చే అనుమానిత సందేశాలు, లింకులు,సోషల్ మీడియా లో వచ్చే లింక్స్ నమ్మి ప్రజలు ఎవరు కూడా మోసపోవద్దని ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100,లకు తక్షణమే కాల్ చేయాలని సైబర్ నేరాల పట్ల ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఈ వారం రోజులు వ్యవధిలో జరిగిన కొన్ని సైబర్ నేరాలు

ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితులు ఇంస్టాగ్రామ్ లో ధని ఫైనాన్స్ అనే లింక్ చూసి దాన్ని క్లిక్ చేయగా ఒక లక్ష రూపాయలు లోన్ ఇస్తామని అతడికి వాట్సప్ లో మెసేజ్ రావడం జరిగింది. బాధితుడు అది చూసి రెస్పాండ్ కాగా దాని ఫైనాన్స్ నుంచి కాల్ చేస్తున్నట్టుగా చెప్పి అతను వద్దనుండి లోన్ సాంక్షన్ అయింది సంబంధించి ప్రాసెసింగ్ ఫీ జీఎస్టీ అలాగే ఫస్ట్ ఈఎంఐ చార్జెస్ అని చెప్పి అమౌంట్ పంపించమనగా



బాధితుడు 23,000/- రూపాయలు నష్టపోవడం జరిగింది.

కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వాట్సాప్ లో గుర్తు తెలియని నెంబర్ నుండి ఎంటర్ క్యాప్చ వర్క్ పార్ట్ టైం జాబ్ అని మెసేజ్ రావడం జరిగింది.బాధితులు రెస్పాండ్ కావడంతో క్లిక్ ఇండియా అనే వెబ్సైట్లో క్యాప్ చార్జ్ ఎంటర్ చేయడం ద్వారా డబ్బులు సంపాదించుకోవచ్చు అని చెప్పడంతో అది నమ్మి బాధితులు చేయగా ఇనిషియల్ గా ఒక అకౌంట్ ఓపెన్ చేసి వాళ్లకు అకౌంట్లో అమౌంట్ ఉన్నట్టుగా ఏర్పాటు చేసి ఆ అమౌంట్ తీసుకోవడానికి మీరు కొంత డిపాజిట్ చేయాలని చెప్పగా వారు అది నమ్మి దాదాపుగా 70,000/- రూపాయలను మోసపోవడం జరిగింది.

వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు క్రెడిట్ బే యాప్ లో లోన్ అప్లై చేయడం జరిగింది. 48 గంటలలో మీకు లోన్ రావడం జరుగుతుంది అని చూశారు దాంతో కస్టమర్ కేర్ నెంబర్ కి కాల్ చేయడానికి ఫేస్బుక్లో వెతకగా ఒక ఫ్రాడ్ నెంబర్ వచ్చింది. అతనికి కాల్ చేయగా అతడు మొబి క్విక్ యాప్ డీటెయిల్స్ ని షేర్ చేయమనగా బాధితుడు సస్పెక్ట్ కి తన మూవీ అకౌంట్ డీటెయిల్స్ అన్ని ఇవ్వడం జరిగింది. మరియు ఓటిపి షేర్ చేసుకోగా 40,600 /- రూపాయలు నష్టపోయారు.

సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితులకి క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని కాల్ చేయగా బాధితుడు అది నిజమని అనుకొని క్రెడిట్ కార్డ్ డీటెయిల్స్ మరియు ఓటీపీలో షేర్ చేసుకోవడం జరిగింది దాంతో 49,500/- రూపాయలు నష్టపోయారు.

**సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు:-**

మీకు లాటరి,లోన్ వచ్చిందని, కాల్ గాని మెసేజ్ గాని వచ్చిందా ?.. ఆశపడకండి, అనుమానించండి.వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చెయ్యండి.

అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యకండి, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, మీకు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి,మిమ్మల్ని బెదిరించి డబ్బులు లాగేస్తారు.

వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్రకటనలను నమ్మకండి.

తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారు. ఇలాంటి సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చెయ్యండి.

మీకు ఉద్యోగం ఇస్తాం అంటూ మెసేజెస్ చేసి, మిమ్మల్ని డబ్బులు కట్టమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించండి.

## నేటి వినోద్ కుమార్ రోడ్ షోను విజయావంతం చేయాలి

**బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 20: కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఆదివారంసాయంత్రం 6.గంటలకు జరిగే రోడ్ షో ను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో రావాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో జరిగే సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బోయినిపల్లీ మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు

రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 20 :తేదీ 20- 4- 2024 రోజున రాత్రి సుమారు 17:00 నిమిషాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట గ్రామ శివారు లోని ఆలుమగలు చెరువు వద్ద శనివారం సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు గంభీరావుపేట ఎస్సై బి రామ్మోహన్ తన సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా రాస మల్ల రవి,గుండ్ల స్వామి, ఎండి సాహిత్ అలీ ,లక్కిరెడ్డి రాజిరెడ్డి బోధన కారి సురేష్ అనే అయిదుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా గంభీరావుపేట ఎస్సై బి రామ్మోహన్ తన సిబ్బంది పట్టుకొని వారి నుండి 52 పేక ముక్కలు, 3050/- రూపాయలు, ఐదు సెల్ ఫోన్లు ఒక బైక్ సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించిన గంభీరావుపేట ఎస్సై రామ్మోహన్.



## నల్గొండ పార్లమెంట్ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నాం: మంత్రి ఉత్తమ్

చింతలపాలెం (వాయిస్ టుడే) సూర్యాపేట జిల్లా: చింతలపాలెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన నల్గొండ పార్లమెంట్ ఎన్నిక సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ అత్యధికంగా మెజార్టీతో గెలుస్తున్నామని, రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుందని ఈ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోతుందన్నారు. బిజెపిని నమ్మే వాళ్ళు లేరని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు నేను అండగా ఉంటానని మండలాన్ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత నాదని తాగునీటి సమస్య రాకుండా లిఫ్ట్ నడిపే బాధ్యత తీసుకొని ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నానని ప్రతి రైతు ఆవేదన తెలుసని కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి అన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రేపు హుజూర్నగర్ లో జరగబోయే కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని నల్లగొండ పార్లమెంటును అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈయొక్క కార్యక్రమంలో కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో శనివారం వి ఆర్ ఆర్ గార్డెన్లో బోధన్ నియోజకవర్గం ఎడపల్లిలో ఎన్నికల ప్రచారసభ

వాయిస్ టుడే బోధన్: బి అర్ ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రము కోసం పాటుపడితే ప్రజలు పది సంవత్సరాలు అవకాశం ఇచ్చారు. రైతులు పండించే ఖరీఫ్ సీజన్ పంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ అందజేస్తుంది. 2009 సంవత్సరం లో యూపీఏ గవర్నమెంట్ రైతులకు లక్ష రుణమాఫీ చేసింది. ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తే జూన్ మాసంలో సూదర్శన్ రెడ్డి మంత్రి పదవి ఖాయం జీవన్ రెడ్డి తెలంగాణ లో భూముల ధరలు పెట్టుబడులు కూలీలా ధరలు ఆకాశనైటాయి జీవన్ రెడ్డి. బోధన్ చక్కర కర్మాగారన్ని కాంగ్రెస్ పార్టీ తెరిపింస్తుంది పునరప్రారంభం అవుతుంది జీవన్ రెడ్డి ధీమా.



దుబాయ్ సౌదీ దేశాలకు వలస వెళ్తున్నారు బీడకార్మికులు గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ఆదుకుంటాం. బీడీ కార్మికురాలికి కట్ ఆఫ్ డేట్ లేకుండా పెన్షన్ మంజూరు చేస్తాం. తెలంగాణ శాసనసభ శాసనమండలిలో ప్రజా గొంతుకనై పోరాడాను జీవన్ రెడ్డి. నిజామాబాద్ ఎంపీ ఎన్నుకుంటే ప్రతి నియోజకవర్గంలో ప్రతినెలా పర్యతీస్తానని మాటఇస్తున్న. ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త గట్టిగా పని చేసి గెల్పించలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాహిర్బీన్ బిల్ల రామ్మోహన్ జడ్పీ వైస్ చైర్మన్ రజిత ఎల్లయ్య యాదవ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఈ లింగం ఎడపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ సింగల్ విండో చైర్మన్ కరటూరు సత్యనారాయణ పోల మల్క రెడ్డి సర్పంచులు పాల్ద భాస్కర్ రెడ్డి అమానుల్లా షరీఫ్ గంగ ప్రసాద్ గ్రామ అధ్యక్షుడు బంజ కామప్ప నాయుడు శంకర్ ఐరన్ల నవీన్ బొబ్బిలి శ్రీనివాస్ నీరి డ్డి రవికుమార్ సరి దాస్ ఫరాన్ మస్తాన్ వివిధ గ్రామాల నుండి గ్రామ అధ్యక్షుడు కాట్లపల్లి రాజా గౌడ్ హనుమంత్ రెడ్డి ఎజాస్ కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి పరిగె సాయిలు రవీందర్ రెడ్డి గంగాధర్ గ్రామాల నుండి కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

# దేశాన్ని రక్షించేటోడు మోడీ.. పిలిస్తే పలికే పోరాట వీరుడు బండి

**బీజేపీకి ఓటేద్దాం భవిష్యత్తుకు బాటలేద్దాం**

**బండి సంజయ్‌ను గెలుపు కోసం రిటైర్డ్ ఉద్యోగుల ప్రచారం**

**రిటైర్డ్ ఉద్యోగులు రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన బండి**

**రిటైర్డ్ ఉద్యోగులకు బిజెపి అండగా ఉంటుంది.. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా**

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**



కరీంనగర్ ఏప్రిల్ 20(వాయిస్ టుడే )దేశాన్ని రక్షించేటోడు మోడీ. పిలిస్తే పలికేటోడు బండి బీజేపీని గెలిపిద్దాం భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం” అంటూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రిటైర్డ్ ఉద్యోగులు వినూత్న రీతిలో ప్రచారం ప్రారంభించారు. దేశానికి నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి, దేశ ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ చేసిన అభివృద్ధితోపాటు ప్రజల పక్షాన చేసిన పోరాటాలతో రిటైర్డు ఉద్యోగులు కరపత్రం రూపొందించారు. ఈరోజు ఉదయం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరింపజేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు బిజెపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యలు, డిమాండ్ల పరిష్కారం కోసం తగిన కృషి చేస్తానని బండి సంజయ్ అన్నారు .ఈ కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగులు ఎడమ సత్యనారాయణ రెడ్డి, రాగి సత్యనారాయణ రిటైర్డ్ ఎస్ఐ లాల మురళి తదితరులు పాల్గొన్నారు. మరోవైపు కరపత్రంలో ఏయే అంశాలను పొందుపరిచారంటే అందులోని ముఖ్యాంశాలు.

వచ్చేనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఇవ్వబోయే తీర్పుపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉంది. ఎందుకంటే.. భారతదేశాన్ని ప్రపంచంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు క్రుషి చేస్తున్న నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ఒకవైపు. కుటుంబ పాలన, అవినీతి, వారసత్వ రాజకీయాలతో దేశాన్ని తిరోగమనంవైపు నడిపించే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ కూటమి ఒకవైపు నిలబడ్డాయి. దేశ రక్షణ, ధర్మరక్షణ, అభివ్రుద్ధి, ప్రజా సంక్షేమం కోరుకునే కరీంనగర్ ప్రజలు ఎటువైపు నిలబడాలో నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చింది. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన మరుక్షణమే పేదలకు అంకితం కావాలని సంకల్పం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ “సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్” స్పూర్తితో ప్రజల జీవితాల్లో మార్పు కోసం నిరంతరం కష్టపడుతున్నారు. మోదీ పాలనలో 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారు. దళారుల ప్రమేయం లేకుండా దాదాపు 30 లక్షల కోట్ల రూపాయలను నేరుగా పేదలు, రైతులు, మహిళలు, యువ లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. ప్రతి గ్రామానికి కరెంటు, ఇంటింటికీ నల్లా నీరు చేరుతోంది. ఆయుష్మాన్ యోజన, జన్ ఔషధి కేంద్రం కోట్లాది మందికి వరంలా మారాయి. 4 కోట్ల మంది పేదలకు ఇండ్లు కట్టించారు. 30 లక్షలకుపైగా మరుగుదొడ్లు నిర్మించారు. అట్లాగే 100 శాతం పల్లెలకు రోడ్లు, బ్యాంకు అకౌంట్లు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందించాలనే సంకల్పం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రతో పరిపూర్ణమైంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలతో పాటు మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ పేమెంట్స్, ఆత్మనిర్భర్ భారత్ వంటి అభివృద్ధి పథకాలు 140 కోట్ల మంది ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకొచ్చింది. కాంగ్రెస్ కుటుంబ పాలనలో దేశం కుంభకోణాల్లో ఇరుక్కుని, ఆర్థికంగా చితికిపోయిన దశలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక విప్లవాత్మక నిర్ణయాలతో మోదీ ప్రభుత్వానికి విశ్వసనీయత పెరిగింది. అయోధ్యలో రామ మందిర నిర్మాణం 5 వందల ఏళ్ల హిందువుల చిరకాల వాంఛను నెరవేర్చిన మహానుభావుడు నరేంద్రమోదీ 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్ ప్రజలకు స్వాతంత్ర్యం అందించిన నాయకుడు. ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళల సంకెళ్లను తెంచి స్వేచ్ఛను అందించిన నేత. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను కల్పించే దిశగా బిల్లును ఆమోదించిన మహనీయుడు. చంద్రయాన్-3 ద్వారా చందమామపై భారత త్రివర్ణ పతాకాన్ని గగన వీధుల్లో ఎగురవేసిన యోధుడు, G-20 సమావేశాలకు అధ్యక్షత వహించి విజయవంతంగా ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిన లీడర్. ఇక కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే.. బండి సంజయ్ కుమార్‌ను ఎంపీగా ఎన్నుకున్న నాటి నుంచి నేటి వరకు కేంద్ర ప్రభుత్వం నుండి 12 వేల కోట్ల రూపాయలకుపైగా నిధులు తీసుకొచ్చారు. శాతవాహన యూనివర్శిటీకి 12 బి, ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హోదా తీసుకొచ్చిన ఘనత కూడా బండి సంజయ్ దే. కోవిడ్ మహమ్మారి సమయంలో బయటకు అడుగు పెట్టడానికి కూడా లీడర్లు భయపడితే ఆసుపత్రులకు వెళ్లి కరోనా రోగులను పరామర్శించి వైద్యులకు, సిబ్బందికి భరోసా ఇచ్చిన ధైర్యవంతుడు బండి సంజయ్. మన ఓటుతో ఎంపీగా ఎన్నుకుంటే ఆ ఓటుకే విలువ తెచ్చిన నాయకుడు బండి సంజయ్. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాష్ట్రమంతా తిరిగి ప్రజల పక్షాన అలుపెరగని పోరాటం చేసిన ధీరుడు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో ఎండనక, వాననక, చలి అనక రాష్ట్రమంతా 150 రోజులపాటు 16 వందల కిలోమీటర్లకుపైగా పాదయాత్ర చేసి ప్రజల కష్టాల్లో పాలు పంచుకుని అండగా నిలిచిన నాయకుడు బండి సంజయ్ రైతుల కోసం రాళ్ల దెబ్బలు తిన్నారు.. విద్యార్థుల కోసం లాఠీ దెబ్బలు తిన్నారు.. మహిళా సమస్యలపై తిరుగుబావుటా ఎగరేశారు.. నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన జైలుకు వెళ్లిన నాయకుడు.. ఒకటి కాదు, రెండు కాదు%ొ% ప్రజల పక్షాన పోరాడుతున్నందుకు ఏకంగా 100కుపైగా కేసులు పెట్టినా, దాడులు చేసినా భయపడకుండా కేసీఆర్ గడీల పాలనపై గళమెత్తిన ధీరుడు బండి సంజయ్ మన కరీంనగర్ గడ్డపై పుట్టిన బిడ్డ కావడం మనందరికీ గర్వ కారణం. అంతేగాకుండా దేశం కోసం, ధర్మం కోసం కుటుంబానికి దూరమై రాత్రింబవళ్లు కష్టపడుతున్న బండి సంజయ్ కొందరు కావాలనే కరీంనగర్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులేమీ తేలేదని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారు. అబద్ధాలతో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. దేశంలో మోదీ కరీంనగర్ లో బండి సంజయ్ జరుగుతున్న అబద్దాల ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. దేశ హితం కోసం, కరీంనగర్ ప్రజలకోసం కేంద్రంలో మూడవసారి మోడీ ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా, మోడీ సైనికుడుగా రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బండి సంజయ్ కుమార్ ఎంపీగా బంపర్ మెజారిటీతో గెలిపించుకుందాం. పిలిస్తే పలికేటోడు ఆపదొస్తే ఆదుకునేటోడు.. కష్టమొస్తే అండగా ఉండేటోడు పోరాటమే ఊపిరిగా బతుకుతున్నోడు.. హిందూ ధర్మరక్షణ కోసం ముందుండి పోరాటం చేసేటోడు బండి సంజయ్. దేశాన్ని రక్షించేటోడు. భరత మాతను విశ్వగురు స్థానంలో నిలబెట్టేటోడు మోడీ. బీజేపీకి ఓటే వేయడం ద్వారా ముచ్చటగా మూడోసారి ప్రధానిగా ఎన్నుకునే మహత్తర అవకాశాన్ని ఉపయోగించుకుందాం.



## గజ్వేల్‌లో జరిగే సీతారామ ఉమామహేశ్వరుల కల్యాణానికి గోటి తలంబ్రాలను అందించనున్న రామకోటి సంస్థ

వాయిస్ టుడే/ గజ్వేల్ / ఏప్రిల్ 20: సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జరిగే సీతారామ ఉమామహేశ్వర కల్యాణంలో ఈ సంవత్సరం గోటి తలంబ్రాలను అందించాలనే భక్తుల కోరిక మేరకు గోటి తలంబ్రాల దీక్షకు శ్రీరామకోటి భక్త సమాజం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల సీతారాముల కల్యాణానికి మన సంస్థ నుండి 150కిలోల గోటి తలంబ్రాలు అందించమన్నారు. అదే విధంగా మన గజ్వేల్ లో మే 2తేదీన జరిగే సీతారామ ఉమామహేశ్వరుల కల్యాణానికి కూడా గోటి తలంబ్రాలను అందించాలననే లక్ష్యంతొ భద్రాచలం నుండి 20కిలోల వడ్లు తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో వేలాది భక్తులు పాల్గొంటారన్నారు. అన్ని దేవాలయాల్లో సామూహికంగా రామనామ స్మరణ చేపిస్తూ తలాంబ్రాలుగా తయారు చేపిస్తానని రామకోటి రామరాజు తెలిపారు. నేటి నుండి గోటి తలంబ్రాల దీక్షకు శ్రీకారం చుట్టామన్నారు. రామకోటి కార్యాలయంలో భక్తులందరికి గోటి తలంబ్రాలు (వడ్లు) అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధి బిక్షపతి, నంగునూరి సత్యనారాయణ, దూబకుంట మెట్రములు, దూబకుంట ప్రభాకర్, దూబకుంట గాలయ్యా, జగ్గారి శేఖర్ పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్ సి ఓ

కోదాడ /నడిగూడెం :ఏప్రిల్ 20(వాయిస్ టుడే ప్రతినిధి)స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను శనివారము నల్లగొండ ఆర్ సి ఓ హెచ్ అరుణకుమారి తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున వడదెబ్బ సోకకుండ జాగ్రత్తలు పాటించాలన్నారు. వార్షిక పరీక్షలు జరుగుతున్నందున పరిశీలించారు. ఎస్ ఏ 2 పరీక్షల నిర్వహణ తీరును సమీక్షించారు. ఈనెల 23 పాఠశాల చివరి పని దినము కావడంతో పరీక్షలకు సంబంధించి జవాబు పత్రాలను వెంటనే మూల్యాంకనం చేసి మార్పులను విద్యార్థులకు తెలపాలన్నారు. ప్రోగ్రెస్ కార్డులలో, రికార్డులలో మార్కులను నమోదు చేయాలన్నారు. ప్రోగ్రెస్ కార్డులు విద్యార్థులకు అందజేయాలని సూచించారు. డార్మెటరీ, డైనింగ్ హాల్, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. సంతృప్తిని వ్యక్తం చేశారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పూర్తయినందున ఫలితాలు ఎంత శాతం వస్తాయని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు. ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు ప్రకటించినందున సీట్లు సాధించిన విద్యార్థులను వెంటనే జాయిన్ చేయించుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. తన ధన విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ఎం వసంత, ఏ రేణుక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కార్మికుల హక్కులపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలి

### ఏఐటియుసిరాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

కోదాడబీ/ నడిగూడెం బీఏప్రియల్ 20(వాయిస్ టుడే ప్రతినిధి): మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం జనరల్ బాడీసమావేశం నడిగూడెం మండల కేంద్రంలో శనివారం రోజు మండల కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే ఫలాలను అర్హులైన కార్మికులందరికీ తక్షణమే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదవశతు చనిపోతే వారి కుటుంబానికి ఇప్పుడున్న ఆరు లక్షల 30000 కాకుండా పది లక్షల రూపాయలకు పెంచాలని సహజ మరణానికి మూడు లక్షలు వరకు పెంచాలని ఇంట్లో ఆడ కూతురు పెళ్లి అయితే 50 వేల రూపాయలు ఇవ్వాలని నిర్మాణ కార్మికులందరికీ పి ఎఫ్ మరియు ఈఎస్ఐ సౌకర్యం కల్పించి పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో అడ్డాలలో షెడ్లని ఏర్పాటు చేసి సురక్షితమైన మంచినీటిని ఏర్పాటు నిజమైన కార్మికులకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ ఫలాలు అందుకుండ మధ్య దళారీలు ప్రయత్నిస్తున్నారని వారికి అడ్డుకట్ట వేయాల్సినటువంటి అధికారులు సోద్యం చూస్తున్నారని అరువైన వారికి సంక్షేమ అందాలనిఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోమండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం మండల సంఘం సమావేశంలో మండల నూతన భవన నిర్మాణ సంఘం ఎన్నికలు ఏ కంగ్రీవంగా నిర్వహించారు. మండల అధ్యక్షులుగా ఎండి అఫ్జల్, ఉపాధ్యక్షులుగా పల్లపు శీను,దేరంగుల వీరన్న, గుంజ వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి మల్లికార్జున్, సహాయ కార్యదర్శిగా దేవరంగుల దుర్గారావు,పల్లపు శేఖర్,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పల్లపు గోపాల్,మెండం వీరయ్య,కోశాధికారిగా మేరె ధనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలు



కోదాడ /నడిగూడెం: ఏప్రిల్ 20(వాయిస్ టుడే ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 74 జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్, ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి యువతకు బంగారు బాట వేసిన దిక్సూచి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గుండు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎస్ కె జహీర్, బూరుగడ్డ థామస్, కార్యదర్శి దేవ రంగుల వీరన్న, నాయకులు సీతయ్య, చక్రాల పిచ్చయ్య, ఫయాజ్, ఖాసీం, యల్లయ్య, వెంకన్న, పాల్గొన్నారు.

# అసెంబ్లీ సెగ్మెంట్ స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు

### జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్20) అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఆర్ డి ఓ ఆఫీస్ లో గల ఈవీఎం గోదామును పరిశీలించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉన్న 5 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 316 బ్యాలెట్ యూనిట్లు, 316 కంట్రోల్ యూనిట్లు, 354 వివిప్యాట్లు రామచంద్ర డిగ్రీ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు.

భద్రాచలం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 225 బ్యాలెట్ యూనిట్లు, 225 కంట్రోల్ యూనిట్లు, 252 వివిప్యాట్లు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో, అశ్వరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 230 బ్యాలెట్ యూనిట్లు, 230 కంట్రోల్ యూనిట్లు, 257 వివిప్యాట్లు అశ్వరావుపేటలోని అగ్రికల్చరల్ యూనివర్సిటీ కాలేజీలో భద్ర పర్చడం జరుగుతుందని, ఇల్లందు అసెంబ్లీ సెగ్మెంట్కు కేటాయించిన 302 బ్యాలెట్ యూనిట్లు,302 కంట్రోల్ యూనిట్లు,338 వివి ప్యాడ్లు, ఇల్లందు సింగరేణి బాలికల పాఠశాలలో భద్రపరిచినట్లు, పినపాక అసెంబ్లీ సిగ్మెంటు కేటాయించిన 312 బ్యాలెట్ యూనిట్లు,312 కంట్రోల్ యూనిట్లు,350 వివి ప్యాట్లు మణుగూరుజిల్లా పరిషత్ హైస్కూల్లో భద్రపరిచినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల విభాగం తాసిల్దార్ దార ప్రసాద్ కొత్తగూడెం ఎంఆర్ఓ పుల్లయ్య, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సమితి సభ్యులు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ అగర్వాల్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## నేడు దౌలాపూర్‌లో గ్రామదేవతల ప్రతిష్ట

వాయిస్ టుడే /జగదేవ్ పూర్ మండల్/ ఏప్రిల్ 20: జగదేవ్ పూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో నూతనంగా దుర్గమ్మ పెద్దమ్మ ఎల్లమ్మ సౌడాలమ్మ, మహంకాలమ్మ, మహా లింగేశ్వర దేవాలయాలు నిర్మించడం జరిగిందని ఆయా దేవాలయాలలో ఆదివారం ఉదయం వేద పండితుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు ఇందులో భాగంగా శనివారం ఆయా దేవాలయాల వద్ద గణపతి పూజ పుణ్యాహవాచనము అఖండ దీపారాధన యాగశాల ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జలాధివాసము ధన్యాదివాసము శయ్యాదివాసము పుష్ప ఫలాదివాసము కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అంతకుముందు తెల్లవారుజామున గ్రామం చుట్టూ గ్రామస్తులందరి ఆధ్వర్యంలో పులుగం పోయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వంటేరు శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి ఉపేందర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి యాదవ రెడ్డి ఉప్పల్ రెడ్డి, కృష్ణ పుల్లయ్య జయమ్మ సాయిలు మహిపాల్ రెడ్డి బంగారి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల బాధితులకు నష్ట పరిహారం చెక్కుల పంపిణీ



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 20 వాయిస్ టుడే: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జడ్జి మరియు చైర్ పర్సన్ యస్,యన్,శ్రీదేవి చేతుల మీదుగా లైంగికంగా వేధింపబడ్డ బాలికలకు నష్ట పరిహారం కింద 3,00,000 మరియు 2,00,000 ఫిక్స్ డిపాజిట్ చెక్కులను బాధితులకు పంపిణీ చేయడం జరిగింది. వివరాలకు వెళితే సుప్రీం కోర్ట్ ఆదేశాను సారం యస్ఇకెఎ 357 ఎ బాధితుల పరిహారం కింద పిల్లలపై లైంగిక వేధింపులు పిఓసియసుఓ చట్టం కింద నమోదైన కేసులకు ఈ పరిహారం కింద నష్ట పరిహారాన్ని జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారం బాధితులకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1వ అడిషనల్ జిల్లా జడ్జి లాల్ సింగ్ నాయక్ , సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి టి,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లి మండలం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులుగా గౌటీ సంపత్ ఏకగ్రీవంగా ఎన్నిక



వాయిస్ టుడే/గజ్వేల్ / ఏప్రిల్ 20: సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని యస్ ఎల్ యన్ కన్వెన్షన్ హాల్ లో బి ఆర్ యస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా బి ఆర్ యస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో కుకునూరుపల్లి మండల బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులుగా కుకునూరు పల్లికి చెందిన గౌటీ సంపత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .శనివారం ప్రజ్ఞాపూర్ లో జరిగిన కార్యక్రమంలో ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి,మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి లతో కలిసి జిల్లా బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు నాగ రాజు గౌటీ సంపత్ కు నియామకపత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా గౌటి సంపత్ మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ ప్రతిష్టతకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పలువురు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ జన జాతర బహిరంగ సభకు మన్నెగూడెం ప్రజలు

వాయిస్ టుడే డోర్నకల్: మహబూబాబాద్ జన జాతర బహిరంగ సభకు మన్నెగూడెం నుండి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మన్నెగూడెం ప్రజలు భారీ ఎత్తున వెళ్ళటం జరిగింది . సిరోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి మన్నెగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మడికంటి నరసయ్య గౌడ్, బోడ రమేష్, హనుమంతు,పాషా,బోయిన రమేష్,బిలియా పవన్,సురేషు, శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన మైనార్టీ సెల్ ఇంచార్జ్: లతీఫ్

### ఖానాపూర్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 20: నిర్మల్ జిల్లా కడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మైనార్టీ సేల్ ఇన్చార్జ్ ఎం ఎ లతీఫ్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే నామినేషన్లు మొదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఆయా పార్టీలు ప్రచారంలో తమ దైన శైలిలో ముందుకు వెళు తున్నాయి ఈ సందర్భంగా ప్రతి కార్యకర్తను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో యొక్క అంశాలను వివరిస్తూ ముందుకు కదులుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కడెం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న యం ఎ లతీఫ్.. అనంతరం మాట్లాడుతూ దేశ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని. దేశం మొత్తం మోదీ యొక్క అవినీతి బాగోతమే చూస్తున్నారని గడిచిన 10 ఏళ్లలో అధాని అంబానీలకు మాత్రమే రుణమాఫీలు చేశారని రైతులను ఏమాత్రం పట్టించుకోలేదూ అని మోడీ సర్కార్ ప్రజలు సరైన రీతిలో రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్తారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి గెలిచిన బిజెపి ఎంపీ ఏమాత్రం అభివృద్ధి చేయకుండా తన సొంత ంగా ఖర్చు చేసుకొని ప్రజలకు మోసం చేశారని అన్నారు. ఇప్పటివరకు అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా విశ్వవిద్యాలయం గాని ఎయిర్పోర్ట్ కానీ తీసుకువస్తానన్న హామీలను నెరవేర్చలేదని ఇప్పటికైనా ప్రజలు అన్నింటిని గమనించి రాబోయే రోజుల్లో ఎంపీ అభ్యర్థి సుగుణక్కను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఒక టీచర్ వృత్తిలో ఉపాధ్యాయురాలిగా తాను ఎంతో మంది విద్యార్థులను తయారు చేసిన సుగుణక్కను రాజకీయాల్లోకి వచ్చారని అలాంటి వ్యక్తి ని కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి గౌరవించిందని అలాగే మనం కూడా ఎంపీ అభ్యర్థిగా గెలిపించి మన ప్రాంత అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు. రాబోయే రోజుల్లో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ కాబోతున్నారని జోస్యం చెప్పారు. 6 గ్యారంటీలపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్క హామీని తమ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నెరవేరుస్తారని ఇప్పటికే ఐదు గ్యారంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రతి ఒక్క కార్యకర్త ధైర్యంగా ప్రతి ఒక్క ఓటర్ వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ యొక్క మేనిఫెస్టో అంశాలను వివరించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా విశేషమైన ఆదరణ లభిస్తుందని రాబోయే రోజుల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మూడు రంగుల జెండా ఎగిరేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమంలో స్థానిక నాయకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మోహిత్ వహీద్ ఖాన్. బబ్లు రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డను అందరూ అక్కున చేర్చుకోండి



## నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్

కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 20 వాయిస్ టుడే: సాధారణ ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, బాన్సువాడ ఎమ్మెల్యే మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్రెడ్డి, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ లతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చులు విధిగా నమోదు చేయాలి

### వయ్య పరిశీలకులు శంకర్ నంద మిశ్రా



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్20) శనివారం నాడు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తో వెయ్య పరిశీలకులు శంకర్ నంద మిశ్రా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ చేసిన నాటి నుండి పోలింగ్ జరిగే వరకు ప్రతి రూపాయి ఖర్చును వెయ్య పరిశీలకుల బృందాలు నమో దు చేయాలని సూచించారు. అన్ని బృందాలు సమన్వయంతో పని చేయాలన్నారు. డబ్బు మద్యం ప్రలోభాలకు లొంగకుండా ప్రజలను చైతన్యపరచాలన్నారు. బ్యాంకు ఖాతాలను, డిజిటల్ లావాదేవీలను తనిఖీ చేయాలన్నారు. ర్యాలీలు సమావేశాలు జరిగినప్పుడు ఎన్నికల సంఘం నిర్ణయించిన ధర ప్రకారము ఖర్చు నమోదు చేయాలని సూచించారు.

## రాధా టిఎంటి రైనో 600 ప్లస్‌పై మేస్త్రీలకు అవగాహన సమావేశం




కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 20 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అమృత గ్రాండ్ హోటల్లో శనివారం, రాధ టీఎంటి డీలర్లు, శ్రీనివాసా కంపెనీ, త్రినేత్ర ట్రేడర్స్, ఆధ్వర్యంలో రాధా టిఎంటి రైనో 600 ప్లస్ పై కామారెడ్డి మేస్త్రీలకు కంపెనీ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాధా టిఎంటి ఇంజనీర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ డీలర్లు తంకరి రవికుమార్, కాసర్ల మధుసూదన్ రాధా టి ఎన్ టి నీ కామారెడ్డిలో పరిచయం చేస్తూ కామారెడ్డి ప్రాంతంలో టిఎంటి నాణ్యత ప్రమాణాలను గుర్తించారన్నారు. కామారెడ్డి ప్రాంతంలో టిఎంటి ఉత్పాత కథ,నాణ్యత, ప్రమాణాలపై మేస్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాధా టి ఎన్ టి ఇంజనీర్ రాజకుమార్, డీలర్లు తంకరి రవికుమార్, కాసర్ల మధుసూదన్ , మేస్త్రీలు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## విలేఖరులకు ప్రవేశం లేదు.. ఎందుకు వచ్చారు



రాయికల్ ఎప్రిల్ 20(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి వార్త సేకరణ కోసం వెళ్లిన జర్నలిస్ట్ లకు ఎంట్రీ లేదు ఎలా వచ్చారు అని వెళ్లిపోవాలని బిజెపి నియోజక వర్గ స్థాయి నాయకుడు అవమానించడం ను రాయికల్ ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. రాయికల్ పట్టణంలో మండల పట్టణ బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమానికి తాజా మాజీ ఎంపీ అర్వింద్ హాజరు ఆవుతున్నారని జర్నలిస్టులు రావాలని బిజెపి మండల పట్టణ అధ్యక్షులు ఆహ్వానించారు. ఇట్టి సందర్భంగా సమావేశానికి హాజరైన జర్నలిస్టులను సభ వేదిక పై నుండి నియోజకవర్గ స్థాయి నాయకుడు ఉద్దేశించి అవమానించే విధంగా వేదిక పై నుండి మైక్ లో ఇది పార్టీ అంతర్గత మీటింగ్ అని ఇట్టి సమావేశానికి మిమ్మల్ని ఎవరు పిలిచారు,ఇక్కడి నుండి ,వెళ్లిపోవాలని చెప్పడం సబబు కాదన్నారు. పత్రికేయులపై అసహనాన్ని వ్యక్తం చేయడం హేయానియం అని పిలిచి వందలాది కార్యకర్తల ముందు వెళ్లిపోవాలని అవమానించడం ను ఖండిస్తున్నామని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి కడకుంట్లజగదీశ్వర్ తెలిపారు వారికి జెఏసి సభ్యులు మద్దతుగా నిలిచారు.

### కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన మంత్రి సీతక్క



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 20: నిర్మల్ జిల్లా కుంటాల మండలంలో రోడ్ షోలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి హయాంలో ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీని తమ ప్రభుత్వం కచ్చితంగా చేసి తీరుతుందని హామీ ఇచ్చారు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటిలో పుట్టానని పేదల పక్షాన పోరాడినందుకు తనపై ఎన్నో క్రిమినల్ కేసులు పెట్టారని అయినప్పటికీ ప్రజల పక్షాన్ని తన గొంతుకను వినిపించానని అన్నారు. ఈరోజు ఒక ఆడ బిడ్డకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి టికెట్ కేటాయించడం అనేది గొప్ప విషయమని ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ తను ఎంతో ప్రోత్సహించిందని పేర్కొన్నారు ఉపాధ్యాయురాలుగా ఎంతో మంది జీవితాల్లో బాగు చేయించిన తనను గెలిపిస్తే రాబోయే రోజుల్లో స్థానిక నాయకుల సహాయంతో ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు ఈరోజు ఒక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేని వ్యక్తి ఎంపీగా గెలిచి ఇన్ని నియోజకవర్గాలను ఏ రకంగా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు..? మతం పేరిట కులం పేరిట విద్వేషాలను రెచ్చగొడుతున్న పార్టీలను దూరం కొట్టాలని అభివృద్ధిని పదంలో ముందుకు వెళ్తున్నామని ఈరోజు ప్రతి ఒక్క ఆడబిడ్డ ప్రయాణిస్తున్న ఉచిత ప్రయాణంలో తమ వంతు పాత్రను ఉందని దీన్ని ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ అన్నలు అర్థం చేసుకోవాలని వారికి ఇచ్చిన హామీని కూడా నెరవేరుస్తామని అన్నారు కొంత ఇబ్బంది కలగవచ్చు కానీ రాబోయే రోజుల్లో వారికి రావలసినటువంటి హామీలను నెరవేరుస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి రుణమాఫీ రైతుబంధు వంటి ప్రతి ఒక్క పథకం వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు అనంతరం రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి. జిల్లా ఇన్చార్జి మంత్రి అయినటువంటి సీతక్క మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను కాంగ్రెస్ హయాంలోనే కట్టినవి అని ఎస్సారెస్పీ. నాగార్జునసాగర్ శ్రీశైలం వంటి ఎన్నో ప్రాజెక్టులను కట్టమని. 108 వంటి అంబులెన్స్లను తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని . ఈరోజు ప్రతి ఒక్క పేదింటి వారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసుకుంటున్నారు అంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు రాబోయే రోజుల్లో 400 రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు అంతేకాకుండా ప్రతి పేదింటి ఆడపిల్లకు లక్ష రూపాయలను తమ ప్రభుత్వం నేరుగా అకౌంట్లోకి వేస్తుందని ఈ ప్రాంతంలో నుండి అనేకమంది ఆర్మీ జవాన్లు ఉన్నారని వారి పొట్ట కొడుతున్నటువంటి బిజెపి ప్రభుత్వాన్ని కులదల్చాలని పిలుపునిచ్చారు అగ్నిపర్వండి స్కీమ్స్ ని పెట్టి వారి కడుపున కాలు పెడుతున్నారని దీన్ని యువకులు గమనించాలని కోరారు.కుటుంబ పాలనా అని విమర్శిస్తున్న వారు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు దేశం కోసం ఎన్నో ప్రాణ త్యాగాలు జైలును జీవితాలను అనుభవించిన పార్టీ నాయకులు సోనియా గాంధీ కుటుంబమని అన్నారు. ఈరోజు సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను చూసి ప్రతి ఒక్కరూ పార్టీలో చేరుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి సీతక్కను గెలిపించి. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని అన్నారు మహారాష్ట్రలో ఛత్తీస్గఢ్లో రాజస్థాన్లో లో కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఫలితాలను సాధించబోతుందని ఇక్కడ కూడా నియోజకవర్గంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ఎంతో శ్రమిస్తున్నారని ప్రతి ఒక్క కార్యకర్త విధిగా గెలుపుకై కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## ఓటు హక్కు వినియోగం ప్రతి సీనియర్ సిటిజన్ దివ్యాంగుల బాధ్యత

### జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 20 వాయిస్ టుడే: ఓటు హక్కు వినియోగం ప్రతి సీనియర్ సిటిజన్, దివ్యాంగుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం స్వీప్ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని సీనియర్ సిటిజన్ భవనంలో సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులకు ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 85 ఏళ్ల పైబడిన వృద్ధులకు, నడవలేని దివ్యాంగులకు ఇంటి వద్ద ఓటు వేసే సౌకర్యాన్ని ఎన్నికల కమీషన్ కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 80% పోలింగ్ జరిగిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచేందుకు సీనియర్ సిటిజెన్లు, దివ్యాంగులు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మన ఓటు ఏ పోలింగ్ బూత్ లో ఉందో ఆన్లైన్, ఆఫ్లైన్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. సీనియర్ సిటిజన్లో వేసవికాలం ఉన్నందున ఉదయం పూట ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు, సీనియర్ సిటిజెన్ల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ర్యాంప్, వీల్ చైర్, బ్రెయిలీ లిపి తో కూడిన ఈవీఎం, ప్రత్యేక వాలంటీరులను నియామకం చేపట్టినట్లు చెప్పారు. దివ్యాంగుల కొరకు రవాణా సదుపాయం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్యం సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని సీనియర్ సిటిజెన్లు దివ్యాంగులతో ప్రతిజ్ఞ చేయించారు. మతం, జాతి, కులం, వర్గం, భాష, ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని కలెక్టర్ సూచించారు. అవగాహన సదస్సులో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, జిల్లా స్వీప్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ అధికారి బావయ్య, సీనియర్ సిటిజన్ ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై ఆలేరు పట్టణంలో బీర్ల ఐలయ్య జోరుగా ప్రచారం



భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కోరుతూ ఆలేరు పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలసి గడప గడప ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో హెర్ కటింగ్ షాప్ కటింగ్ చేస్తూ,చాయి షాప్ లో చాయ్ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల ప్రజాప్రతినిధులు,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్షక్ బీఈడీ కళాశాల రెంటు బకాయిలు చెల్లించాలి



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 20 వాయిస్ టుడే: కర్షక్ బిఈడి కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరంలో సీట్ల భర్తీ, రెంటు చెల్లింపు విషయమై శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు తెలంగాణ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య జి. చంద్రశేఖర్ లను కలిసి వినతి పత్రం సమర్పించారు.ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను స్థాపించిన కామారెడ్డి కాలేజ్ ఎడ్యుకేషన్ సొసైటీ కర్షక్ బిఈడి కళాశాలను కూడా ప్రారంభించింది. ఆ సొసైటీ 2015 లో భూములు, భవనాలు యావదాస్తులను ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు అప్పగిస్తూ తీర్మానం చేసింది.రిజిస్ట్రేషన్ జరిగిన 2017 మార్చి నుంచి జీ ఓ 571 ప్రకారం రెంటు చెల్లించాలని అప్పటి కలెక్టర్ డాక్టర్ ఎన్ .సత్యనారాయణ కర్షక్ బీఈడీ కళాశాల నిర్వాహకులను ఆదేశించారు. అందుకు వారు అంగీకరించారు కూడా. అయితే వారు ఆ ఆదేశాలను పాటించకుండా కోర్టు కేసులతో కాలయాపన చేస్తున్నారు.

ఎన్నిసార్లు నోటీసులు పంపించిన బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు రిజిస్ట్రార్ ను కలిసి ఈ విద్యా సంవత్సరం నుంచి జరిపే బీ ఈడి కోర్సులో అడ్మిషన్లు, ఉత్తర ప్రత్యుత్తరాలు తమతోనే జరపాలని, తామే అసలు యజమానులమని వారు యూనివర్సిటీ అధికారులకు వివరించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 2017 మార్చి నెల నుంచి 2024 మార్చి వరకు చెల్లించవలసిన రూ. 7,91,148/- వెంటనే చెల్లించాలని ప్రిన్సిపాల్ అన్నారు.కళాశాల విద్య కమిషనర్ ఆదేశాల మేరకు తామే బిఈడి కళాశాలను నిర్వహిస్తామని ప్రిన్సిపల్ రిజిస్ట్రార్ కు తెలియజేశారు.యూనివర్సిటీ అధికారులను కలిసిన వారిలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కిష్టయ్య, ఐక్యూ ఏ సి సమన్వయకర్త ఎం. చంద్రకాంత్, అకాడమిక్ సమన్వయకర్త డాక్టర్ వి. శంకరయ్య ఉన్నారు.

## యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని బీర్ల ఐలయ్య ప్రజలను కోరారు.గుట్టలో చిరు వ్యాపారులను,ఆటో కార్మికుల,వద్దకు వెళ్లి ఓటును అభ్యర్థించారు. ముందుగా గుండ్లపల్లి లోని నూతన దుర్గమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ తర్వాత ప్రచారం ప్రారంభించారు.ఈ ప్రచారంలో యాదగిరిగుట్ట మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. యాదగిరిగుట్టలోని మున్నూరు కాపు సత్రం వద్ద కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలుజరిగాయి. బొమ్మలరామారం మండలంలోని మైలారం గ్రామం నుండి,గుండాల మండలం బండ కొత్త పల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.బొమ్మలరామారం మండలంలోని మైలారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ వడ్లకొండ ఆనంద్,మాదిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఏనుగు రవీందర్ రెడ్డి ,సుదర్శన్ గౌడ్ ,జగదీష్ గౌడ్ ,నర్సింహ, కడెం సత్యనారాయరణ, గుండాల మండలం బండ కొత్త పల్లి గ్రామం నుండి బిఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల యాకన్న,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపాముల సోమాచారి,వార్డు మెంబర్,కోడారి ఆంజనేయులు,కమ్మగాని రవి,గంగపురం శ్రీను,కొడారి మహేష్,గంగపురం అశోక్,బాధే అశోక్,సుధాకర్,రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 21 ఏప్రిల్ 2024

# బీసీ బిడ్డ నీలం మధును గెలిపించే బాధిత మాదే....

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాక్తిరి బాబు

వాయిస్ టుడే/ ములుగు మండలం/ ఏప్రిల్ 20బీ బీసీ బిడ్డ నీలం మధు ను గెలిపించే బాధ్యత మాదే అని ములుగు మండలం అచ్చాయి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాకీర్తి బాబు అన్నారు. శనివారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ కార్యక్రమానికి ములుగు మండలం అచ్చుయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాక్తిరి బాబు ముదిరాజ్ ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో అధిక సంఖ్యలో తరలివెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికి నామినేషన్ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. గత పది సంవత్సరాల్లో కెసిఆర్ నరేంద్ర మోడీ మెదక్ కు ఎన్ని పరిశ్రమలు తీసుకొచ్చారని ప్రశ్నించారు. ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు బడుగు బలహీన వర్గాల ప్రజలందరిని కలుపుకుపోతూ బీసీలను ఏకం చేస్తూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు.



జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు ఇప్పటివరకు ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయలేదన్నారు కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిన్న సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లాలో నిర్వహించిన జన జాతర సభలో దొరలకు పెత్తందారులకు కాకుండా బీసీలు సామాన్యులకు కాంగ్రెస్ ఎంపీ టికెట్లు ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు కేసీఆర్ ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజుల చిరకాల సమస్యలపై శాశ్వత పరిష్కార దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసింది అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ముదిరాజుల దశ దిశ మసీదుశలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న జరిగిన మహబూబ్నగర్ జిల్లా నారాయణపేట ఎన్నికల బహిరంగ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా తెలంగాణ జనాభాలో సుమారు 15 శాతం ఉన్న ముదిరాజుల చిరకాల వాంఛ అయినటువంటి బీసీ డీ గ్రూప్ నుంచి బీసీ గ్రూప్ ఏలోకి ముదిరాజ్ కులం మార్చే విషయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వచ్చే ఆగస్టు 15వ తేదీ లోపు ముదిరాజ్ కులంను బి సి డి గ్రూప్ నుంచి బిసి ఏ గ్రూపులోకి మార్చుతామని మరియు ముదిరాజులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి ని శాఖను కేటాయిస్తామని వాగ్దానం చేయడం తో ముదిరాజులకు తగిన న్యాయం చేస్తామని ముదిరాజ్ కార్పొరేషన్ కు అధిక నిధులు కేటాయిస్తామని తెలియజేస్తూ ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ముదిరాజ్ అభ్యర్థులను మరియు కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక స్థానాలలో గెలిపించి పార్లమెంటుకు పంపించే బాధ్యత ముదిరాజ్ జాతిపై ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారనీ అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. మెదక్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పని చేస్తామని చెప్పారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ముఖ్య సమావేశం

వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 20 మేడిపల్లి : శనివారం పీర్జదిగూడ మునిసిపాలిటీ పరిది లో నాలుగొవ వార్డు బి.ఆర్.ఎస్ ముఖ్యనాయకుల సమవేశం జరిగింది. ఈ సమవేశం లో వార్డుకు సంబ్బందించి వివిద కమిటి ల నిర్మణం మరియు వార్డు లో చేయ్యవలసిన పలు ఆభివృద్ధి కార్యక్రమాల గూర్చి మరియు ముఖ్యమైన విషయాలు బవిష్యత్ కార్యచరణ మొదలగు అంశాల పై చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో 4వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాసారం శ్రీనివాస్,కార్యా నిర్వాహక సిహెచ్. మల్లికార్జున్,ప్రాధాన కార్యదర్శి కే. రాజేష్ కన్న ,ఉప అధ్యక్షులు ఏల్.భాస్కర్ ,సలహాదారు రామా కృష్ణ ,పి మాదు గారు,బీ.వి.రాజు ,యువజన నాయకులు వై.ప్రబాకర్ ,జీ. విజయారాజు ,కే. మైకేల్ , కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెదేపా అధ్యక్షుడు కూతాడి నర్సింహ

వాయిస్ టుడే న్యూస్ ఏప్రిల్ 20 మేడిపల్లి : తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా పీర్జాదిగూడ నగర తెదేపా అధ్యక్షుడు కూతాడి నర్సింహ అధ్వర్యంలో తెదేపా కార్యాలయం లో చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి.భాస్కర్ రెడ్డి, వెంకటేష్, గడ్డం లక్ష్మణ్, రాఘవ రెడ్డి, చాంద్ పాషా, ఖాదర్ వలి, శ్రీనివాస్ రెడ్డి, సువర్ణ, ఆమని, వీరమణి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మతప్రచారం




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 2024 (వాయిస్ టుడే) : ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో తన క్రిస్టియన్ మతాన్ని ప్రచారం చేసిన విషయంలో ఆలస్యంగా వెలుగులులోకి వచ్చింది. కళశాల లో మహిళ దినోత్సవాన్ని మార్చ్ 07 న నిర్వహించారని అందులో కల్వరి చర్చ్ నిర్వహకురాలు క్రిస్టియన్ మత బోధకురాలు ప్రవీణ్ షారోస్ ని ముఖ్య అతిధిగా పిలిచి క్రైస్తవ పాటలు ,వాక్యాలు చెప్పడం చూస్తే బహిరంగానే తన క్రిస్టియన్ మతాన్ని ప్రిన్సిపాల్ పెంచిపోసిస్తున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్ ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమంలో అందులో కళాశాలలో ఇలాంటి మత ప్రచారుకురాలు వచ్చి బైబిల్ వాక్యాలు చెప్పడం ,ప్రిన్సిపాల్ పాటలు క్రైస్తవ పాటలు పాడటం అంటే పూర్తిగా వారి మతాన్ని విద్యార్థులపై రుద్దే ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇతర మతల్లో ఉన్నా వారిని కార్యక్రమంలో పిలవకుండా కేవలం తన మతం వారిని పిలవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు ప్రిన్సిపాల్ని సస్పెండ్ చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.




## నేతకాని హక్కుల పోరాట సమితి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గా దుగుట వెంకటేష్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 2024 (వాయిస్ టుడే) : నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం మంచిర్యాల జిల్లా ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. అనంతరం ఈ సమావేశంలో నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుల నియామకం కోసం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల లో నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు గా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నివాసి దుగుట. వెంకటేష్ ని నేతకాని హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక,అధ్యక్షుడు ఆర్ కే నేతకాని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం ను అందించారు. ఈ సందర్భంగా నేతకాని హక్కుల పోరాట సమితి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దుగుట. వెంకటేష్ మాట్లాడుతూ నాకు ఈ పదవి భాద్యత లు అప్పగించి ఏకగ్రీవంగా ఎన్నుకున్న వ్యవస్థాపక,అధ్యక్షుడు ఆర్ కే నేతకాని కి మరియు సంఘ సభ్యులకు ,బంధు మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, అలాగే సంఘం లోని అందరిని ఐక్యపరచుట కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు రాంటెంకి. తిరుపతి, జిల్లా నాయకులు బండారి.వెంకటేష్, మహేష్, దుగుట. లక్ష్మణ్, పోగుల. చరణ్, కొండగొర్ల. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముకాస మండల అధ్యక్షుడికి హడాక్ కమిటీ సన్మానం

ఇల్లంతకుంట :మున్నూరు కాపు సంఘం సిరిసిల్ల జిల్లా హడాక్ కమిటీ సభ్యులు అగ్గి, రాములు, పడిగెల, రాజ, ల్యాగల, బాగయ్య జిల్లా యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ లు , మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మాస తిరుపతి నిఘనంగా సన్మానించారు. యాస తిరుపతి ఆద్వర్యంలో మండల గ్రామ శాఖల. అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు ఇట్టి సమావేశానికి రావడం జరిగింది, ఫిరిసిల్ల జిల్లా అధ్యక్షుని ఎన్నికల. సందర్భంగా జిల్లా హడా హక్ కమిటీ సభ్యులు . సలహాలు. సూచనలు ఎన్నికల విధానం మున్నూరు కాపు, సంఘం, యొక్క అభివృద్ధి గురించి అగ్గి, రాములు మాట్లాడటం. జరిగింది, హడాక్ కమిటి సభ్యులు మండల అధ్యక్షుడం యాస. తిరుపతి కి సన్మానం చేయడం జరిగింది.



## కాసిపేటలో పర్యావరణ పరిరక్షణకై సైకిల్ ర్యాలీ

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 2024 (వాయిస్ టుడే) : కాసిపేట మండలంలోని కాసిపేట -1 గని అధికారుల ఆధ్వర్యంలో శనివారం పర్యావరణ పరిరక్షణకై సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సైకిల్ ర్యాలీ విజయవంతమైనట్లు గని మేనేజర్ భూ శంకరయ్య తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనే ఉద్దేశంతోనే సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో అధికారులు, కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు మందకోడిగా సాగుతున్నదని, తడిసిన పంటను కొనడం లేదని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు

### జేసీ చంద్రమోహన్ రెడ్డి



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 20 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ శరవేగంగా సాగుతున్నదని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. ఈ యాసంగి సీజన్లో ఇప్పటివరకు 350 కొనుగోలు కేంద్రాలకు గాను 218 కేంద్రాల ద్వారా 56, 936 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో 38 కోట్లు జమ చేశామని ఆయన తెలిపారు. గత యాసంగి సీజన్లో ఏప్రిల్ 20,2023 నాటికి కేవలం 6028 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశామని, దీనితో పోలిస్తే ఈ రబీ సీజన్లో 51 వేల మెట్రిక్ టన్నులు అదనంగా కొనుగోలు చేశామని ఆయన స్పష్టం చేశారు. కాగా ధాన్యం కొనుగోలు మందకొడిగా సాగుతున్నదని, తడిసిన పంటను కొనడంలేదని వస్తున్న వార్తలో వాస్తవం లేదని ఆయన తెలిపారు.. రైతులు నష్టపోకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే బైల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామని చంద్రమోహన్ తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటూ రోజువారి సమీక్షిస్తున్నదని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్ లు కప్పుకోవాల్సిందిగా రైతులను అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. కాగా ఇటువంటి వార్తల వల్ల రైతుల అపోహపడి తప్పుదోవ పట్టి చెడు సంకేతం వెళ్ళే అవకాశం ఉందని, వాస్తవాలను గమనించాలని ఆయన కోరారు.

## శాంతిఖని గనిపై ఏఐటీయూసీ గేట్ మీటింగ్




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గని ఆవరణలో శనివారం ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఏఐటియుసి గేట్ మీటింగ్ కు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య హాజరయ్యారు. సింగరేణి కార్మికుల సమస్యల పట్ల తమ సంఘం ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, నాయకులు పాల్గొన్నారు.

## నూతన కిడ్జి ప్రీ స్కూల్ ప్రారంభం

### ముఖ్యఅతిథిగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 20 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన "కిడ్జీ ప్రీ స్కూల్" ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, మరియు స్కూల్ యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు. మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..పిర్జాదిగూడ కార్పొరేషన్ లో కిడ్చి ప్రీస్కూల్ ను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని కిడ్జి ప్రీ స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి కి, మరియు కార్పొరేటర్లకు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## 24న మిర్యాలగూడలో కేసీఆర్ రోడ్డు షో


### నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కృష్ణా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి : నల్లమోతు భాస్కర్ రావు



వాయిస్ టుడే :మిర్యాలగూడ ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో...రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తున్న అరాచకాలను, రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని కేసీఆర్ కంకణబద్ధుడై ముందుకెళ్తున్నారు. దీనిలో భాగంగా ఈనెల 24న బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. కేసీఆర్ శ్రీకారం చుట్టనున్న రోడ్డు షో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల ముఖ్య నాయకులతో, కార్యకర్తలతో భాస్కర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అభ్యర్థి కృష్ణా రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో పని చేయాలని సూచించారు. అదే విధంగా కేసీఆర్ రోడ్డు షో ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం, డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బైరం సంపత్, మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, పడిగపాటి పెదకోటి రెడ్డి, కొత్త మర్రెడ్డి, భీమా నాయక్, కుర్ర శ్రీను నాయక్, వీర నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## బాధిత కుటుంబానికి అండగా...

### గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్



వాయిస్ టు డే /జగదేవపూర్ మండలం/ఏప్రిల్ 20 జగదేవపూర్ : మండలం లోని లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన జడల పర్శరాములు అనారోగ్యం తో మృతి చెందారు విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు.రాష్ట ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబ సభ్యులను ఆదుకుంటామని చెప్పారు. మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే ఆనందం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిమరి కిష్టయ్య, సంతోష్ రెడ్డి,చిక్కుడు నర్సింలు,చెక్కల పోచయ్య,కొత్త పల్లి కృష్ణ, ద్యాప యాదగిరి,మల్లయ్య, చంద్రం,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు...



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 30 వైస్ టుడే: కామారెడ్డి జిల్లా భిక్కనూరు పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్వాయి బాల మల్లయ్య తండ్రి పెద్ద మల్లయ్య(60) కులము కురుమ, వ్యవసాయము జంగంపల్లి గ్రామానికి చెందిన బాల మల్లయ్యకు మానసికంగా ఆరోగ్యం బాగా లేక సోమవారం ఉదయం నాలుగు గంటలకు ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు అన్నారు. వెళ్లేటప్పుడు తెల్ల దోతి తెల అంగి ధరించాడని గులాబీ రంగు చెద్దరు తీసుకెళ్లినట్టు తెలిపారు. చామన చాయ 5 6 ఎత్తు ఉంటాడని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. వ్యక్తి ఎవరికైనా కనిపించినట్లయితే బిక్నూర్ ఎస్సై సెల్ ఫోన్ నెంబర్ 8712686154, సీఐ 8712686153 నంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా సూచించారు.